


# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక



సూర్యాపేట | శుక్రవారం | 14-03-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 24 | పేజీలు: 4 | వెల: రూ.1/-




# తెలంగాణ రైజింగ్ కు మద్దతుగా నిలవండి..

- తెలంగాణ రైజింగ్ కు తగినంత ప్రచారం, ప్రాధాన్యం కల్పించాలి..

- రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతునివ్వాలి
- దేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జయశంకరిని కోరిన సీఎం
- అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్ పోటీలు, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు
- దౌత్య సహకారంతో జరిగే ఈ గ్లోబల్ ఈవెంట్స్ విజయవంతం అయ్యేలా సహకరించాలి
- ముఖ్యమంత్రి రేవంత్ అభ్యర్థన పట్ల విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ సానుకూలంగా స్పంధన

న్యూఢీల్లీ,మార్చి13,(నిజం చెపుతాం) : తెలంగాణ రైజింగ్ కు మద్దతుగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి జైశంకర్ ను కోరారు. ఈ మేనరకు వినతి పత్రం అందజేశారు సీఎం రేవంత్. హైదరాబాద్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ కార్యక్రమాలకు సహకరించాలని విన్నవించారు.

# అసెంబ్లీ నుంచి జగదీశ్ రెడ్డి సస్పెన్షన్..

- జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన స్పీకర్
- బడ్జెట్ సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందన్న స్పీకర్
- స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ సస్పెన్షన్



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ నుంచి భారాస ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. స్పీకర్ పట్ల వ్యాఖ్యలు చేసిన జగదీశ్‌రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని మంత్రి సీతక్క శాసనసభలో ప్రతిపాదించారు. శాసన వ్యవస్థను అవమానించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి విజ్ఞప్తి చేశారు స్పీకర్పై అనుచిత వ్యాఖ్యల విషయాన్ని ఎథిక్స్ కమిటీకి పంపాలని సూచించారు. బడ్జెట్ సెషన్స్ ముగిసే వరకు జగదీశ్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేయాలని సభావ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపాదించగా స్పీకర్ ఆమోదించారు. జగదీశ్ రెడ్డి వెంటనే సభ నుంచి వెళ్లి పోవాలని స్పీకర్ ఆదేశించారు. జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలపై దుమారం. క్షమాపణ చెప్పాల్సిందేనన్న శ్రీధర్ బాబు జగదీశ్ రెడ్డి సస్పెన్షన్ పై భారాస సభ్యులు నిరసనకు దిగారు..

# ఎస్ఎల్‌బీసీ సొరంగ మార్గంలో కొనసాగుతున్న సహాయక చర్యలు

- ఫిబ్రవరి 22వ తేదీన ప్రమాదం
- నాలుగు రోజుల క్రితం ఒక మృతదేహం గుర్తింపు
- ఏడుగురిని గుర్తించేందుకు కొనసాగుతున్న సహాయక చర్యలు

మార్చి13,(నిజం చెపుతాం) ఎస్-ఎల్‌బీసీ సొరంగ మార్గంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ప్రమాదం జరిగి ఇరవై రోజులు దాటింది. ఫిబ్రవరి 22వ తేదీన జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది చిక్కుకుపోగా, నాలుగు రోజుల క్రితం ఒకరి మృతదేహాన్ని వెలికితీశారు. మిగిలిన ఏడుగురిని గుర్తించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వారి జాడను గుర్తించేందుకు సింగరేణి రెస్క్యూ బృందాలు, ర్యాట్ మైనర్స్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే, అన్వి రోబోటిక్స్, కేరళ క్యాడవర్ డాగ్స్ సహాయక బృందాలు నిత్యం శ్రమిస్తున్నాయి. ఏడుగురు ఉన్నట్లుగా భావిస్తున్న డీ-1, డీ-2 వద్ద తవ్వకాలు చేపట్టారు.

# అసెంబ్లీ స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం పెడతాం

- స్పీకర్ ను జగదీశ్ రెడ్డి అవమానించలేదన్న హరీశ్ రావు
- రికార్డులు తీయాలని స్పీకర్ ను అడిగినా తెప్పించలేదని విమర్శ
- అసెంబ్లీ మీడియా పాయింట్ ను కూడా బ్లాక్ చేశారని మండిపాటు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు

➤మిగతా 2వ పేజిలో..



# బీఆర్ఎస్‌కు స్టాలిన్ ఆహ్వానం..

- తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో చెన్నైలో సమావేశం
- డీలిమిటేషన్ మీద దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాల్సిందే
- సమష్టిగా పోరాడినట్లయితే తప్పకుండా దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరుగుతుంది



➤మిగతా 2వ పేజిలో..





2

# ఉద్దేశ పూర్వకంగా సస్పెండ్ చేశారు

- ముఖ్యమంత్రి, మంత్రులు సిగ్గులేకుండా ఆ పదవిలో కొనసాగుతున్నారన్న బీఆర్ఎస్ నేత
- అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలిప్పే కార్యక్రమం మొదలు పెట్టామన్న జగదీశ్ రెడ్డి
- అందుకే తనను సస్పెండ్ చేశారన్న జగదీశ్ రెడ్డి

హైదరాబాద్,మార్చి13,(నిజం చెపుతాం) కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆక్రోషం, వారి భాషను వింటే ఈ ముఖ్యమంత్రి, మంత్రులు ఆ పదవిలో ఒక్క నిమిషం కూడా ఉండరని, కానీ సిగ్గులేకుండా ఉంటున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. సస్పెన్షన్ తనను భయపెట్టదన్నారు. చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి వంటి నియంతృత్వాలను ఎదుర్కొని వచ్చామని ఆయన అన్నారు. ఇలాంటి సస్పెన్షన్‌లు తమ గొంతు నొక్కలేవని ఆయన అన్నారు.అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ, అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం బట్టలిప్పే కార్యక్రమం మొదలైనందునే తనపై సస్పెన్షన్ వేటు వేశారని ఆయన అన్నారు. తన సస్పెన్షన్‌కు సరైన కారణం చూపించలేదని పేర్కొన్నారు. సభలో తాను మాట్లాడుతుండగా కాంగ్రెస్ సభ్యులు నినాదాలు చేశారని, వారిని అదుపు చేయమని సభాపతిని కోరానని చెప్పారు. అధికార పార్టీ సభ్యులను ఏమీ అనలేక తనను సస్పెండ్ చేశారని ఆయన అన్నారు.

# మెట్రో రైలు హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- ఏప్రిల్‌లో భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు వెల్లడి
- గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శ
- నేనెవరో తెలియకుండానే ముఖ్యమంత్రిగా చేశారా? తమిళనాడు కంటే ముందే మన వద్ద సమావేశం



హైదరాబాద్,మార్చి13,(నిజం చెపుతాం) తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏప్రిల్‌లో మూడు రోజుల పాటు నిర్మహించే ఈ సమ్మిట్‌కు అరవై దేశాల నుండి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. విదేశాంగ శాఖ అనుమతుల కోసం కేంద్ర మంత్రి జైశంకర్‌ను కలవనున్నట్లు చెప్పారు.గవర్నర్ ప్రసంగంపై చర్చ జరుగుతున్న సమయంలో కేసీఆర్ రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగే చర్చకు ఆయన హాజరు కావాలని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వచ్చాక నిరుద్యోగాన్ని 8.8 శాతం నుండి 6.1 శాతానికి తగ్గించామని ఆయన తెలిపారు. రాష్ట్రానికి రూ. 2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకు వచ్చామని అన్నారు. పన్ను వసూళ్లలో తెలంగాణ ముందంజలో ఉందని రేవంత్ రెడ్డి అన్నారు.

### నేనెవరో తెలియకుండానే ముఖ్యమంత్రిగా చేశారా?.

గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని ఆయన చెప్పారు వారితో ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం తనకు లేదని ముఖ్యమంత్రి తెలిపారు. నేను ఎవరో తెలియకుండా తనను పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా చేశారా? అని ప్రశ్నించారు. తాను ఎవరి ట్రాప్‌లో పడనని పేర్కొన్నారు.లోక్ సభ నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ అనేది దక్షిణాదికి సీట్ల విషయంలో నష్టం చేసేదని అన్నారు. ఈ అంశంపై అఖిల పక్ష సమావేశానికి మల్లు భట్టివిక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీని వేసినట్లు చెప్పారు.

# హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు

### - జిల్లా ఎస్పి శరత్ చంద్రపవార్



డిండి,మార్చి 13, నిజం చెపుతాండిండి పోలీస్ స్టేషన్ పరిధిలోని చెర్కుపల్లి గ్రామానికి చెందిన మోకురాల నిరంజన్ తన భార్య రాములమ్మలకు పిల్లలు లేనందున వీరిని హతమార్చితే వీరి ఆస్తి తమకు దక్కుతుందని దురుద్దేశంతో మోకురాల నిరంజన్ అన్న కొడుకు మొకురాల శేఖర్ తండ్రి బుచ్చయ్య మరోఇద్దరితో కలిసి తేది 05-05-2019 రోజున తన వ్యవసాయ క్షేత్రం వద్ద పనిచేస్తుండగా వారిపై కత్తులతో దాడి చేసి అతి కిరాతకంగా హత్య చేశారని మోకూరాల నిరంజన్ బావమరిది చింతపల్లి వెంకటయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిండి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహించి ఛార్జ్ షీట్ కోర్టులో సమర్పించగా బుధవారం ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ జడ్జి, నల్గొండ కోర్టు నిందితుడు ఏ1 మోకురాల శేఖర్ తండ్రి బుచ్చయ్యకు జీవిత ఖైదు మరియు జరిమానా విధించడం జరిగిందని తెలిపారు. మరో ఇద్దరు నిందితులను నిర్దోషిలుగా తీర్పు వెలువడిచడం జరిగిందని తెలిపారు. ఈ కేసులో సరైన ఆధారాలను సేకరించి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు సమర్పించి నిందితునికి శిక్ష పడే విధంగా చేసిన అప్పటి దర్యాప్తు అధికారులు డి.చంద్ర శేఖర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కె.భాస్కర్ రెడ్డి యస్.ఐ, ప్రస్తుత సర్కిల్ ఎస్.సురేష్, డిండి సర్కిల్, డి.రాజు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, డిండి,సిడిఏ కె.కృష్ణ, లైజన్ అధికారులు, పి.నరేందర్, ఎన్. మల్లికార్జున్ లను జిల్లా ఎస్పి శరత్ చంద్రపవర్ అభినందించారు.

# అసెంబ్లీ స్పీకర్ పై అవిశ్వాస తీర్మానం పెడతాం: హరీశ్ రావు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పీకర్ ప్రసాద్ కుమార్ ను అవమానించలేదని మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సభ ప్రతి ఒక్కరిదని... 'మీ' అనే పదం సభ నిబంధనలకు విరుద్ధం కాదని చెప్పారు. 'మీ ఒక్కరిది' అనే పదం కూడా అన్ పార్లమెంటరీ కాదని అన్నారు. కాంగ్రెస్ సభ్యులు ఎందుకు నిరసన వ్యక్తం చేశారో... సభను స్పీకర్ ఎందుకు వాయిదా వేశారో అర్థం కావడం లేదని చెప్పారు. దళిత స్పీకర్ ను అవమానించేలా జగదీశ్ రెడ్డి మాట్లాడలేదని హరీశ్ అన్నారు. స్పీకర్ ను కలిశామని... రికార్డులు తీయాలని అడిగామని చెప్పారు. 15 నిమిషాలు అయినా వీడియో రికార్డును స్పీకర్ తెప్పించలేదని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాట్లాడకుండా బ్లాక్ చేశారని... స్పీకర్ ప్రజాస్వామ్యబద్ధంగా పని చేయాలని, లేకపోతే ఆయనపై అవిశ్వాస తీర్మానం పెడతామని చెప్పారు.

# ఆలేరు మున్సిపాలిటీ ప్రజలు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

### - మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్



ఆలేరు మార్చి 13 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో ఇంటి పన్ను బకాయి దారులు పన్నులు సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మరియు మేనేజర్ బి.జగన్ మోహన్ లు అన్నీ వార్డులలో సంచరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఇప్పటివరకు పన్నులు చెల్లించని వారు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.లేనియెడల మున్సిపల్ చట్టం ప్రకారం తగు చర్యలు గైకొనబడుననీ అన్నారు.సకాలంలో పన్నులు చెల్లించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.పన్ను వసూళ్లలో భాగంగా ఆరో వార్డు లో ఇంటి పన్నులు వసూళ్లు పర్యవేక్షణలో వార్డ్ ఆఫీసర్లు మరియు బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు ప్రారంభం



వలిగొండ మార్చి 13 (నిజం చెపుతాం) భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో గురువారం సిసి రోడ్లు ప్రారంభించారు. ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి 15 లక్షల సిసి రోడ్లను మంజూరు చేయించిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి గ్రామ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తెపు అంజయ్య, మాజీ వార్డ్ మెంబర్ బూడిద బిక్షం, చెవ్వ వెంకటేశం, ఉపాధ్యక్షులు పిట్టల గణేష్, బైరు సైదులు, గంజి అశోక్, దుడ్డు రమేష్, గంగాదారి చంద్రయ్య, చెవ్వ వెంకటేష్, ఉక్కుర్తి రాములు తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపురం ప్రాజెక్టు నుండి ముత్తిరెడ్డిగూడెం మీదిగ వెళ్లే కాల్వపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

### - సిపిఎం డిమాండ్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 13(నిజం చెపుతాం)బస్వాపురం ప్రాజెక్టు నుండి ముత్తిరెడ్డిగూడెం రైతుల పొలాల మధ్యన నుండి వెళ్లిన కాలువ దాటి రైతులు, వృత్తిదారులు తమ పొలాల దగ్గరికి పోవడానికి తక్షణం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పోరుబాటలో భాగంగా భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెంలో ప్రజా సమస్యలను తెలుసుకున్న అనంతరం బస్వాపురం ప్రాజెక్టు నుండి ముత్తిరెడ్డిగూడెం మీదిగ వెళ్లే కాల్వ దగ్గర బ్రిడ్జి నిర్మాణం చేయాలని రైతులతో కలిసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ, అంజయ్య మాట్లాడుతూ%ౌ% ప్రాజెక్టు నిర్మాణం జరిగి, కాలువల ద్వారా నీరు వస్తే బీడుబడ్డ ఈ ప్రాంతమంతా సాగులోకి వచ్చి సస్యశ్యామలమవుతుందని, అందరికీ ఉపాధి దొరుకుతుందని అడ్డికి పావు షేర్ లెక్క లక్షల విలువ చేసే భూమిని కాల్వకు రైతులు భూములను ఇచ్చారని అన్నారు. కానీ భూమి తీసుకోని కాలువ తీసిన అధికారులు, రాజకీయ నాయకులు కాలువ అవతల ఉన్న భూముల దగ్గరికి రైతులు, వృత్తిదారులు ఏ విధంగా వెళ్తారనే సోయి లేకుండా కాలువను తవ్వారని విమర్శించారు. కాలువ అవతలి భాగంలో వందలాది ఎకరాల భూములు ఉన్నాయని, అనేకమంది పాడి రైతులు, గొర్ల కాపర్లు, మత్స్య కార్మికులు కాలువ అవతలి భాగంలో ఉన్నారని మరి వారందరూ ఎట్లా కాలువ దాటుతారని ప్రశ్నించారు. ఇప్పటికే పలుమార్లు సిపిఎం ఆధ్వర్యంలో రైతాంగము పోరాటం చేస్తే ఇదిగో బ్రిడ్జి అదిగో బ్రిడ్జి నిర్మాణం చేస్తామని చెప్పి కాలువలో పైపులు వేసి మట్టి పోశారని అన్నారు. పైపులు వేస్తే పరిష్కారం కాదని దీర్ఘకాలికంగా ఈ ప్రాంత రైతాంగానికి ప్రజలకు ఉపయోగపడడానికి తక్షణం బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోతే పెద్ద ఎత్తున ప్రజలను రైతాంగాన్ని వృత్తిదారులను సమీకరించి ఆందోళన పోరాటాన్ని కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని వాళ్లు హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, సిపిఎం సభ్యులు, గ్రామ రైతులు గజ్జి ఐలయ్య, గజ్జి కుమార్, కూకుట్ల రమేష్, కన్నెమోయిన నర్సింహ, గజ్జి లింగం, కూకుట్ల మంగమ్మ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్కు స్టాలిన్ ఆహ్వానం..



తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆధ్వర్యంలో మార్చి 22న చెన్నైలోనిర్వహించబోతున్న సమావేశానికి బీఆర్ఎస్ ను ఆహ్వానించారు. డీఎంకే నేతలు. హైదరాబాద్ వచ్చిన డిఎంకే నేతలు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణ, నీటి సరఫరా మంత్రి కె.ఎన్. నెహ్రూ, రాజ్యసభ ఎంపీ ఎన్.ఆర్. ఎలాంగో బృందంతో తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్తో సమావేశమయ్యారు. అనంతరం రెండు పార్టీల నేతలు మీడియాతో మాట్లాడారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ డీలిమిటేషన్ మీద దక్షిణాది రాష్ట్రాలు ఐక్యంగా పోరాడాల్సిన సందర్భం ఇది. తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సమష్టిగా పోరాడినట్లయితే తప్పకుండా దక్షిణాది రాష్ట్రాలకు న్యాయం జరుగుతుందని అన్నారు.1970-80 దశకంలో ఫ్యామిలీ ప్లానింగ్ బాగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ స్థానాలను కొత్తగా వచ్చిన సెన్సెస్ ప్రకారం నిర్ణయిస్తాం అనడం అన్యాయం ఫలితంగా పార్లమెంట్ లో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుంది. ఈ విషయంలో స్టాలిన్ ఏర్పాటు రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుంది. ఈ విషయంలో స్టాలిన్ ఏర్పాటు చేస్తున్న అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్ తరఫున హాజరు కావాలని కేసీఆర్ ఆదేశించారని కేటీఆర్ తెలిపారు.కేసీఆర్ ఆదేశం ప్రకారం మార్చి 22న జరిగే సమావేశానికి హాజరై బీఆర్ఎస్, తెలంగాణ వాదనను బలంగా వినిపిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీఎంకే నేతలు మాట్లాడుతూ డీలిమిటేషన్ తో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మొదటి నుంచి ప్రశ్నిస్తున్నారని తెలిపారు.అందుకే మార్చి 22న దక్షిణాదిలోని అన్ని పార్టీలతో చెన్నైలో సమావేశం ఏర్పాటు చేస్తున్నారని డీఎంకే నేతలు చెప్పారు. ఆ సమావేశంలో అన్ని పార్టీలతో చర్చించి ఉమ్మడి కార్యాచరణను ప్రకటిస్తాం. ఆ సమావేశానికి హాజరు అవుతామని బీఆర్ఎస్ చెప్పిందన్నారు డీఎంకే నేతలు ఇందుకు బీఆర్ఎస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు.

# తెలంగాణ రైజింగ్కు మద్దతుగా నిలవాలి

కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఢిల్లీలో భేటీ అయ్యారు. రాబోయే 25 ఏండ్ల పాటు తెలంగాణ రైజింగ్ విజన్ను సమున్నతంగా నిలిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు మద్దతునివ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుబ్రహ్మణ్యం జయశంకరి ని కోరారు.ఈ ఏడాది హైదరాబాద్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్ పోటీలు, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్ ఈవెంట్లు, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాట ఇండియా జాయ్ వంటి వేదికల వివరాలను ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.దౌత్య సహకారంతో జరిగే ఈ గ్లోబల్ ఈవెంట్స్ విజయవంతం అయ్యేలా సహకరించాలని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విదేశాల్లో నిర్వహించే భారత కార్యక్రమాల్లోనూ తెలంగాణ రైజింగ్ కు తగినంత ప్రచారం, ప్రాధాన్యం కల్పించాలని విన్నవించారు. ముఖ్యమంత్రి రేవంత్ అభ్యర్థన పట్ల విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ సానుకూలంగా స్పందించారు.అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ ప్రధానంగా ఉందని, అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోన్న హైదరాబాద్ నగరంలో చేపట్టే కార్యక్రమాలకు విదేశీ వ్యవహారాల శాఖ మద్దతు ఇస్తుందని కేంద్ర మంత్రి తెలియజేశారు. కేంద్ర మంత్రి జైశంకర్ తో జరిగిన భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ వెంట కేంద్ర మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

# సంస్థాన్ నారాయణపురం ఐఎన్టీయుసి కమిటీలో ఎలాంటి గ్రూపులు లేవు

### - జిల్లా అధ్యక్షులు వేసినా కమిటిలే ఫైనల్
### - జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి



సంస్థాన్ నారాయణపురం,మార్చి13,(నిజం చెపుతాం):యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం ఐఎన్టియుసి మండల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా ఐఎన్టీయుసి జాతీయ కార్యదర్శి ఆర్ ప్రకాశ్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కొన్ని రోజులుగా గ్రూపులు ఉన్నాయని వస్తున్నటువంటి వార్తలకు ముగింపు పలుకుతూ మండలంలోని ఐఎన్టీయుసీ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అని వారు తెలిపారు ఏ కమిటీలు అయినా జిల్లా అధ్యక్షుని ద్వారానే నియామకం జరుగుతుందని వారు అన్నారు.మండల కేంద్రంలో ఐఎన్టీయూసీ ఎంతో బలంగా ఉంది అని కార్మికుల కోసం పనిచేసే నాయకులకు ఐఎన్టీయుసీ ఎప్పుడు అండగా ఉంటుందని మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐఎన్టియుసి నాయకులకు అవకాశం కల్పించాలని వారు తెలిపారు.కార్మికులకు వారి హక్కులను కాపాడడానికి అన్ని విధాల సహకరిస్తామని ప్రతి ఒక్కరు ఐఎన్టీయూసీ యూనియన్ లో చేరి లేబర్ కార్డులో పొందాలని రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నందున ప్రతి కార్మికునికి ఐఎన్టీయూసీ అన్ని విధాల ఆదుకుంటుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ మండల నాయకులు ఎండీ అక్బర్ అలీ,ఐఎన్టీసీ జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతూ ప్రజ్ఞా నాయక్,ఐఎన్టియుసి మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు ఎస్ కే బడే సాబ్,ఐఎన్టీయూసీ జిల్లా సహా కార్యదర్శి రాచకొండ లింగస్వామి,చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు లగ్గొని వెంకటేష్ గౌడ్,ఐఎన్టియుసి నారాయణపురం మండల అధ్యక్షులు డి గణేష్,రాజీవ్ గాంధీ భవనిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు పూలమాని శంకర్,గౌరవ అధ్యక్షులు సిరిపంగి గోపాల్,నారాయణపురం మండల ప్రధాన కార్యదర్శి జక్కల శ్రీశైలం యాదవ్,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి సుక్క శ్రీను,పుట్టపాక గ్రామ శాఖ అధ్యక్షులు నడికుడి లింగయ్య,కంకణాలగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు సిరిపంగి దశరథ,నారాయణపురం గ్రామ శాఖ అధ్యక్షులు దుర్గం గలయ్య,చిలుకూరి శ్రీనివాసు,ఐతగొని సుభాష్,తదితరులు పాల్గొన్నారు.

# డిండి మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ఎస్.డి. నిధుల మంజూరు

**- వేసవి దృష్ట్యా తాగు నీటి సమస్యలు పరిష్కారము.**
**- శాసన సభ్యులు : ఎన్.బాలు నాయక్ ప్రత్యేక నిధులు మంజూరు**



డిండి మార్చి 13 (నిజం చెపుతాం) వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకుని డిండి మండలంలోని గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేసింది. ప్రతి ఏడాది వేసవి కాలంలో నీటి ఎద్దడితో ఇబ్బందులు ఎదుర్కొనే గ్రామాలకు తాగునీటి సౌకర్యం అందించేందుకు ఎమ్మెల్యే పంచాయతీ అధికారులతో చర్చించి ప్రత్యేక నిధులు మంజూరు చేయించారు. ఈ నిధులతో కొత్త మోటార్లను కొనుగోలు చేసి వేసవిలో తాగునీటి సమస్యకు పరిష్కారం చూపడానికి చర్యలు చేపడతారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు నిత్యం తాగునీరు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. అవసరమైన చోట కొత్త బోర్లు వేయించి, నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అడిగిన వెంటనే నిధులు విడుదల చేసి సహాయాన్ని అందించినందుకు ఎమ్మెల్యే బాలు నాయక్ గారికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించిన బీజేపీ నాయకులు

**-ఎండిన పంటకు ఎకరాకు రూ.40వేల నష్టపరిహారం అందించాలి**
**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్**





యాదగిరిగుట్ట,మార్చి13(నిజంచెపుతాం) సాగునీరు అందక యాదగిరిగుట్ట మండలంలోని పంటలు ఎండిపోతున్నాయని, కళ్ళముందే పంటలు ఎండిపోతుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి ఆరోపించారు. గురువారం మండలంలోని సైదాపురం,మాసాయిపేట, మల్లాపురం గ్రామాలలో నీళ్లు లేక ఎండిపోయిన పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చెరువులు నింపుతానని చెప్పడంతో రైతులు పొలాలు నాటు వేశారు తీరానాటు వేశాక చెరువులు నింపకపోవడం వల్ల పొలాలు మొత్తం ఎండిపోయాయని ,పశువులకు తాగడానికి నీళ్లు లేక,గడ్డి లేక గత4 నెలల నుండి పాల బిల్లులు కూడా రాక రైతులు పశువులను అమ్ముకునే పరిస్థితి వచ్చిందని.తక్షణమే పంటలు నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి రూ.40 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్మోహన్ రెడ్డి,బీజేపీ మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య,జిల్లా నాయకులు ఆకుల చంద్రమౌళి, గంధమల్ల మహేష్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గుండా నర్సింలు, షారాజీ లక్ష్మయ్య,నేరెళ్ల సంతోష్, కోలవిక్రమ్, శేఖర్, గోపగాని ప్రసాద్, బాలయ్య, వీరస్వామి, శ్రీశైలం, ఉపేందర్, బుచ్చిబాబు,అజయ్, సురేష్, శ్యామ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం





సంస్థాన్ నారాయణపురం,మార్చి13,(నిజం చెబుతాం):సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన పూస నారమ్మ అనారోగ్యంతో బుధవారం మధ్యాహ్నం మృతి చెందింది.వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి.ఈ ఆర్థిక సహాయం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మా,చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో దూసరి వెంకటేష్ గౌడ్,మారగోని శంకర్ గౌడ్,అంతటి స్వామి గౌడ్,వనవమోని వెంకటేష్ ముదిరాజ్,జక్కలి శ్రీశైలం యాదవ్,రిపోర్టర్ సింగం కృష్ణ,రేవన పెల్లి గోపాల్,అబ్బు,రాసమల్ల సంజయ్,చెక్క లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కలెక్టర్ కి చౌటుప్పల్ చిరు వ్యాపారుల వినతిపత్రం అందజేత



సంస్థాన్ నారాయణపురం,మార్చి13,(నిజం చెపుతాం) ఐఎన్టియుసి చౌటుప్పల్ చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు బోదుల యాదగిరి,ఉపాధ్యక్షులు మహమ్మద్ చాంద్ పాషా,కోశాధికారి ముత్యాల గణేష్ కుమార్,ఆధ్వర్యంలో భువనగిరి కలెక్టర్ ఆఫీస్ ఆవరణలో చిరు వ్యాపారుల సంఘం సభ్యులు కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.గత 30 సంవత్సరాలుగా చిరు వ్యాపారులు హైవే రోడ్డు ఇరువైపులా పండ్లు కూరగాయలు బట్టలు ప్లాస్టిక్ మొదలవు వస్తువులు అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారు.అయితే ఫ్లైఓవర్ బ్రిడ్జ కారణంగా అకారణంగా వారి బండ్లని రోడ్డు వారు తీసేయమని చెప్పడం జరిగినది.దిక్కు తోచక ఈరోజు కలెక్టర్ దగ్గరికి దాదాపు 150 మందితో కలెక్టర్ వద్దకి వెళ్లి వారి బాధలు వ్యక్తం చేయడం జరిగినది.కలెక్టర్ స్పందించి చౌటుప్పల్ స్థానిక మున్సిపల్ కమిషనర్ ని ఫోన్లో మాట్లాడి విషయం తెలుసుకొని అదేవిధంగా స్థానిక మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని ఇట్టి విషయాన్ని దృష్టికి తీసుకెళ్లి మీకు తగిన న్యాయం చేస్తామని అదేవిధంగా మీకు ఎంట్రీ గేట్ మార్కెట్ నిర్మాణ దశలో ఉంది కాబట్టి సాధ్యమైనంత త్వరగా మీకు ఆ మార్కెట్ కంప్లీట్ చేసి అందులో మీకు వ్యాపారం చేసుకునే విధంగా వెసులుబాటు కల్పిస్తాం అన్నారు.అంతవరకు బస్టాండ్ ఆవరణ లో లేదా చౌటుప్పల్ మున్సిపల్ ఆఫీస్ పక్కన ఎంట్రీ గ్రేడ్ మార్కెట్ కంప్లీట్ అయ్యేవరకు వ్యాపారం చేసుకునే విధంగా ఎమ్మెల్యే తో మాట్లాడి నేను మీ దగ్గరికి వచ్చి స్థలం పరిశీలిస్తాం అని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారులు,ప్రజలు పేతురులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 16వ శతాబ్దం కవయిత్రి మొల్లమాంబ జయంతి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 13(నిజం చెపుతాం) భువనగిరి పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక కుమ్మరివాడ మొల్లమాంబ విగ్రహం వద్ద 16వ శతాబ్దం కవయిత్రి మొల్లమాంబ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరామ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...ఆమె ప్రధానంగా సరళమైన తెలుగును ఉపయోగించింది మరియు చాలా అరుదుగా సంస్కృత పదాలను మాత్రమే ఉపయోగించింది. ఆమె కంటే ముందు రాసిన కవులు తమ రచనలలో సంస్కృత పదాలను స్వేచ్ఛగా ఉపయోగించారు. ఆమె వినయంగా ఉండి, తన పుస్తకంలో రామాయణం రాసిన పూర్వ పండితులకు నివాళు లర్పించింది. "రామాయణం చాలాసార్లు వ్రాయబడింది కాని ఆమె అనేక సంస్కృత, తెలుగు పూర్వకవులను స్తుతించిన విధంగానే సరళమైన భాషలో రాశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోళ్ల భిక్షపతి,పట్నం శ్రీను,సుర్వి శ్రీనివాస్,పాదరాజు ఉమాశంకర్ రావు,వైజయంతి,లక్ష్మీనారాయణ గౌడ్,ఉడుత భాస్కర్,రాళ్లబండి కృష్ణాచారి,తడూరి బాలశంకర్,కొలిచెలిమి మల్లికార్జున్,తాడూరి రాజకుమార్,రాకేష్,కొల్లోజు సతీష్,కలకొండ రాము,కనుకుంట్ల రమేష్ ఉషాకిరణ్,సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుమ్మరి మొల్ల జయంతి వేడుకలు





సంస్థాన్ నారాయణపురం,మార్చి13, (నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఉన్నటువంటి తొలి తెలుగు మహిళ కవిత్రి శ్రీ శ్రీ శ్రీ కుమ్మరి మొల్ల జయంతి వేడుకలను స్థానిక కుమ్మర సంఘం ఆధ్వర్యంలో మొల్ల విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను కుమ్మరి సంఘం మాజీ అధ్యక్షులు గౌరవ సలహాదారులు ప్రస్తుత అధ్యక్షులు కమిటీ సభ్యులు పెద్దలు పెద్దలు పాల్గొని వారి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కుమ్మరి సంగం పెద్దలు మాట్లాడుతూ అతిపేద కుటుంబంలో పుట్టినటువంటి మహిళ చిన్నతనంలో కవిత్వం మీద ఆసక్తితో కవిత్వాన్ని నేర్చుకొని రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగు భాష లోకి అనువదించిన మొదటి మహిళా అని వారిని ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు సాగాలని వారు మాట్లాడటం జరిగినది.ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం అధ్యక్షులు చిలువేరు నరసింహ,కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిలువేరు అంజయ్య,మాజీ అధ్యక్షులు చిలివేరు అంజయ్య,సిలివేరు వీరేశం,సింగిల్ విండో డైరెక్టర్ బొడ్డుపల్లి గాలయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాలకృష్ణ,కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ,మాజీ సర్పంచ్ కొన్రెడ్డి నరసింహ,ప్రధాన కార్యదర్శి చిలువేరు వెంకటేష్,కోశాధికారి చిలువేరు సైదులు,కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి శేఖర్,బొడ్డుపల్లి లోకనాథం,చిలువేరు సాయిబాబా,చిలువేరు బిక్షమయ్య,మాజీ వార్డు సభ్యులు చిలువేరు శంకర్,చిలువేరు కృష్,తదితరులు,సంఘ%శీ% సభ్యులు కుల సభ్యులు పాల్గొన్నారు.

# నీటి వసతి ఉన్న ఆధారంగా పంటలను ఎంచుకోవాలి

**- క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన ఏవో పద్మ**







మునుగోడు మార్చి 13 (నిజం న్యూస్): మునుగోడు మండల పరిధిలోని పులిపలుపుల గ్రామంలో ఎండిపోతున్న వరి పంట పొలాల ను మునుగోడు మండల వ్యవసాయ అధికారి ఎస్. పద్మజ క్షేత్ర స్థాయి సందర్శన చేశారు. రైతులతో మాట్లాడుతూ నీటి వసతి ఉన్న దాని ఆధారంగా పంటలను ఎంచుకొని పండించుకోవాలని సూచించారు. ఎండిపోయిన బోర్ల ను ఇంకుడు గుంతల సాయంతో రీచార్జ్ చేసుకోవాలి అని చెప్పారు. సేంద్రియ వ్యవసాయం చేయడం వలన భూమికి నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుంది అని, విచ్చల విడిగా ఎరువులు , పురుగుల మందులు వాడినచో భూమిలో చౌడు పెరుగుతుందని చెప్పారు. చౌడు ఎక్కువ అయినపుడు పోషకాల లోపం ఎక్కువ అవుతుంది. జింకు లోపం వచ్చినప్పుడు పంట ఎదుగుదల తగ్గిపోయి ఇటుక రంగులోకి మారిపోయి పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోతుందని తెలియజేశారు. దీని నివారణకు తప్పనిసరిగా ఒక ఎకరానికి 20 కేజీల జింకును దుక్కి లో విధిగా వేసుకోవాలని సూచించారు.రైతులు వరి పంట కు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలైన పప్పు ధాన్యాలు, మొక్కజొన్న మరియు ఇతర కూరగాయలు సాగు చేసుకోవాలని సూచించారు. రైతులు బిందు సేద్యం లో ఆయిల్ పాము తోటల పెంపకం కూడా చేసుకోవాలని సూచించారు. దీనికి ప్రభుత్వం సబ్సిడీ కూడా ఇస్తుందని పూర్తి వివరాలకు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు మరియు ఉద్యానవన శాఖ అధికారిని సంప్రదించాలి అని తెలిపారు. ఒక ఎకరం వరి సాగు చేసే నీటి తో 4-5 ఎకరాల ఆయిల్ పామ్ ను సాగు చేయవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ యమ్. నర్సింహ్మ, రైతులు పాల్గొన్నారు...

# నార్కట్పల్లి నుండి మునుగోడు మీదుగా చండూర్ వరకు ఆర్టీసీ బస్సు

మునుగోడు మార్చి 13 (నిజం న్యూస్): నార్కట్పల్లి నుండి సింగారం మీదుగా మునుగోడ..చండూర్ వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని నాలుగు రోజుల క్రితం సింగారం గ్రామస్తులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా ఆయన వెంటనే ఫోన్ లో ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. స్పందించిన అధికారులు ఈరోజు నార్కట్పల్లి నుండి మునుగోడు, చండూర్ వరకు...మళ్లీ చండూర్ నుండి నార్కట్పల్లి కి బస్సును ప్రారంభించారు. కాగా సింగారం చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు సంతోష%శీ%తో అట్టి బస్సుకు స్వాగతం పలికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, కుంభం భూపాల్ రెడ్డి, దేశెట్టి భద్రయ్య, జంగం రాములు, ఉప్పునూతల వెంకన్న, సోమగాని రమేష్, నరేందర్, నగేష్, శ్రీనివాస్, చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి, అర్జున్, లింగస్వామి, వెంకన్న, వెంకన్న, పెంటయ్య, రమేష్, సత్తమ్మ, చంద్రమ్మ, వినోద, చందన తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మండలంను కరువు మండలంగా ప్రకటించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**




ఆలేరు మార్చి 13 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శర్బనాపురం గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిపోయి ఎండిన వరి పంట పొలాలు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతులతో కలిసి పరిశీలన చేయడమైనది.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ వరి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులు ఆరుగాలం శ్రమించి,అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి,పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్ర మానసిక వేదనతో,దిక్కు తోచని పరిస్థితులల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ముందు చూపు లేకుండా,యాసంగి సీజన్ ప్రారంభం లో రైతులను అవేర్ నెస్ చేసి ప్రత్యామ్నాయ పంటల సాగు చేసే టట్టు చేయలేకపోవడం,అధికారుల క్షేత్ర స్థాయి పర్యటనలు చేయకపోవడం,నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన రైతుల పాలిట శాపంగా మారింది అని అన్నారు.ఆలేరు మండలంలో అన్ని గ్రామాలలో ఇదే పరిస్థితి ఉందని అన్నారు.అధికారులు యుద్ధప్రాతిపదికన ఆలేరు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలను పర్యటించి పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000ల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్య క్రమం లో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య,శర్బనపురం శాఖా కార్యదర్శి కారె రాజు,నాయకులు సూదగాని మల్లేష్,అంగడి యాదగిరి,గడ్డమీది యాదగిరి,బుగ్గ ఎర్రయ్య,రైతులు సిద్దులు,రామ నరసయ్య,యాదగిరి,యాదమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఎన్నికైన జనగాం గ్రామానికి చెందిన లోడే రఘు



సంస్థాన్ నారాయణపురం,జనగాం,మార్చి13,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం జనగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లోడే రఘు మునుగోడు నియోజకవర్గం చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎన్నికైన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ తనకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా అవకాశం కల్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ వారి ఆధ్వర్యంలో 15 ఉచిత సైకిళ్ల పంపిణీ

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 13(నిజం చెపుతాం) భువనగిరి పట్టణ కేంద్రంలోని రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల,గంజ్ హై స్కూల్,భాగయత్ హై స్కూల్,ఇతర ప్రభుత్వ పాఠశాలలో,చదివే నిరుపేద విద్యార్థులకు,డాక్టర్ ఎంపల్ల బుచ్చిరెడ్డి సౌజన్యంతో 7వ నుండి 10వ తరగతి విద్యార్థినిలకు,15 సైకిళ్ళను,ఉచితంగా పంపిణీ చేసిన రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ అధ్యక్షులు హనీఫ్ మెమన్ ఆధ్వర్యంలో పంపిణి చేసారు.ఈ సందర్భంగా,ఆయన మాట్లాడుతూ...గత అనేక సంవత్సరాల, నుండి రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే నిరుపేద విద్యార్థులకు ఉచితంగా సహాయ,సహకారాలు అందిస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి నులు కష్టపడి కాకుండ ఇష్టపడి బాగ చదువుకొని ఉన్నత ఉద్యోగాల్లో స్థిర పడాలని అన్నారు. రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ పేద ప్రజలకు విద్యార్థుల కు సేవలు అందిస్తూనే ఉంటుందని తెలిపారు.అలాగే నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎండీ.ఇంతియాజ్ మాట్లాడుతూ...విద్యార్థులు దూర ప్రాంతాల నుండి పాఠశాలలకు వస్తున్న క్రమంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నా రని రోటరీ క్లబ్ అధ్యక్షులు హనీఫ్ కి తెలిపిన వెంటనే స్పందించి,ఎంపల్లి బుచ్చి రెడ్డి సౌజన్యంతో మానవతా,దృక్పథంతో విద్యార్థినులకు సైకిళ్లు అందజేశరని వారికి ప్రత్యేక, ధన్యవాదములు తెలిపారు.అదే విధంగా పాఠశాల ప్రధాన,ఉపాధ్యా యులు సీ హెచ్,నర్సింహులు మాట్లాడుతూ...పేద విద్యార్థులకు వేల రూ.విలువ చేసే సైకిళ్లు అందజేయడం నిజంగా సంతోషకరమైన విషయమని అన్నారు.అదే విధంగా రోటరీ క్లబ్ చేసే సేవ కార్యక మాలు పేద ప్రజలకు విద్యార్థులకు ఎంతగానో ఉపయో గపడ తాయని అన్నారు. ఇటువంటి సేవ కార్యక్రమాలు ముమ్ముందు ఇంకా చేయాలనీ ఆకాంక్షించారు. అలాగే మాజీ అధ్యక్షులు పక్కీర్ కొండల్ రెడ్డి మాట్లాడుతూ...రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ భువనగిరి నిరుపేద విద్యార్థులకు ప్రజలకు అందించే ఉచిత సేవలను అందరు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో రో,క్లబ్ కోశాధికారి,గుమ్ముల మల్లేష్ ఉపాధ్యాయులు ఖాలేదా ఫాతిమా రేణుక,సబితా,జాన్సీ రజిత,శైలజ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు సంత బహిరంగ వేలం

మునుగోడు మార్చి 13 (నిజం న్యూస్): గ్రామపంచాయతీ మునుగోడు వారిచే 2025-2026 సంవత్సరం పశువుల సంత మరియు తై బజార్ ప్రతి గురువారం నిర్యహించు హక్కును బహిరంగ వేలము ధ్వారా తేదీ :18-03-2025 మంగళవారం రోజున ఉదయం గం. 10:30ని లకు గ్రామపంచాయతీ కార్యాలయం మునుగోడు నందు బహిరంగ వెలము నిర్వహించబడును.

ఇట్లు
గ్రామపంచాయతీ సెక్రటరీ
మునుగోడు గ్రామపంచాయతీ

# నియోజకవర్గ ప్రజలకు హెూళీ శుభాకాంక్షలు

### -హెూళి లో సహజ రంగులను వినియోగించాలి
### -ప్రియదర్శిని మేడి



రామన్నపేట మార్చి 13 (నిజం చెపుతాం)నేడు హెూళీ పండుగను పురస్కరించుకుని రిషారియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియదర్శిని మేడి నకిరేకల్ నియోజకవర్గ ప్రజలకు రంగుల పండుగ హెూళీ శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హెూళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు ఆనందోత్సాహాలతో హెూళీ వేడుక జరుపుకోవాలని సూచించారు. కెమికల్ రంగులను వాడకుండా సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హెూళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

# శ్రీ షిరిడి సాయిబాబా 24 వార్షికోత్సవం...

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న దైద రవీందర్



నకిరేకల్ మార్చి 13 ( నిజం చెపు తాం ) నగరికల్ నియోజకవర్గం కేంద్రంలోని ఏ వీ ఎం విద్యాసంస్థల ఆవరణంలో కందాల పాపిరెడ్డి ఏర్పాటు చేసిన శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహ 24వ వార్షికోత్సవం నాకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని శిరిడి సాయిబాబాను దర్శించుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్

# హెూలీ సంబరాలు నిర్వహించాలి :కల్లు గీత కార్మికులు



నకిరేకల్ మార్చి 13( నిజం చెపుతాం ):బుధవారం జరిగిన సమావేశంలో 14వ తారీఖున హెూలీ సందర్భంగా నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని కల్లుగీత కార్మికులు మరియు మన మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత-శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మన కంఠమహేశ్వర స్వామి దేవాలయం నుండి ర్యాలీ గా బయలుదేరి ఇందిరాగాంధీ విగ్రహం వరకు హెూలీ సంబరాలు నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొండ వెంకన్న గౌడ్, చౌగోని నాగయ్య గౌడ్, చౌగోని వెంకన్న గౌడ్, భూపతి శ్రీనివాస్ గౌడ్, భూపతి సత్యనారాయణ గౌడ్, చౌగోని కర్ణాకర్ గౌడ్, చౌగోని సంతోష్ గౌడ్, చౌగోని గిరి గౌడ్, సమ్మెటి రమేష్ గౌడ్, సమ్మెటి అఖిల్ గౌడ్, గోపగోని నాగరాజు గౌడ్, గోపగోని కృష్ణ గౌడ్, తండు వెంకన్న గౌడ్, తండు సైదులు గౌడ్, ఉయ్యాల సైదులు గౌడ్, మల్లెబోయిన పాపులు, మెరుగు నాగరాజు, గురిజ శివ గౌడ్, చిట్లి వీరాస్వామి గౌడ్, చౌగోని శివ గౌడ్, తదితరులు పాల్గొనడం జరిగింది. దయచేసి ప్రతి గీత కార్మికులు సోదరులు అందరూ కలిసి ఈ హెూలీ సంబరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# తుర్కపల్లిలో కుమ్మర కవయిత్రి మొల్లమాంబ జయంతి...

తుర్కపల్లి, మార్చ్ (నిజం చెపుతాం) :కుమ్మరి శాలివాహన ఆడపడుచు తెలుగు రామాయణం రచయిత తొలి తెలుగు మహిళా కవిత్రి శ్రీ ఆతుకూరి మొల్లమాంబ జయంతి సందర్భంగా తుర్కపల్లి మండల కేంద్రంలో మండల కమిటీ ఆధ్వర్యంలో మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు.తొలి తెలుగు కవయిత్రి,రామాయణాన్ని తొలిసారిగా తెలుగులో రచించిన మొల్లమాంబ 15వ శతాబ్దానికి చెందిన మహెూన్నతమైన వ్యక్తి అని,బడుగు బలహీన వర్గాల నుండి ఉద్యమించిన తొలి తెలుగు కవయిత్రి 25వేల శ్లోకాలతో, 7 ఖండాలతో ఉన్న రామాయణాన్ని 871 శ్లోకాలతో 8 ఖండాలతో సామాన్యులకు సైతం అర్థమయ్యే రీతిలో సంక్షిప్తంగా సరళంగా తెలుగు భాషలో కేవలం 5 రోజుల్లోనే తెలుగులోకి అనువదించి అందరికీ అర్థమయ్యే రీతిలో రామాయణాన్ని రచించిన తెలుగు తొలి కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ అని కొనియాడారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారికంగా నిర్వహించాలని,కుమ్మరుల అభివృద్ధికి పాటుపడాలని



ప్రభుత్వాన్ని కోరారు.మండల అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య. ఆలేరు నియోజకవర్గ కన్వీనర్లు జీవిలికపల్లి ఆంజనేయులు, దేవరుప్పుల మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు,మండల ఉపాధ్యక్షులు రేణికుంట భాస్కర్, బేతాల భిక్షపతి,ప్రచార కార్యదర్శి కొలనుపాక కొండల్,ఇంద్రపాల కృష్ణ,పేరాల రాజు,అల్లదుర్గం సత్యనారాయణ,అన్నారం రామస్వామి,సీపీఐ మండల కార్యదర్శి సిల్వెరు దుర్గయ్య,నాయకులు భూమయ్య,పెద్దులు,వల్లపు భగవంతు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు మున్సిపాలిటీ ప్రజలు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

### - మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్

ఆలేరు మార్చి 13 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో ఇంటి పన్ను బకాయి దారులు పన్నులు సకాలంలో చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మరియు మేనేజర్ బి.జగన్ మోహన్ లు అన్నీ వార్డులలో సంచరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఇప్పటివరకు పన్నులు చెల్లించని వారు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.లేనియెడల మున్సిపల్ చట్టం ప్రకారం తగు చర్యలు గైకొనబడుననీ అన్నారు.సకాలంలో పన్నులు చెల్లించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.పన్ను




వసూళ్లలో భాగంగా ఆరో వార్డు లో ఇంటి పన్నులు వసూళ్లు పర్యవేక్షణలో వార్డ్ ఆఫీసర్లు మరియు బిల్ కలెక్టర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర మాజీ సైనికుల ఎన్నికలలో స్టేట్ ప్రెసిడెంట్ గా తాండ్ర సాంబశివరావు నామినేషన్ దాఖలు

బాపట్ల (నిజం చెపుతాం)ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి సారి ఎన్నికల ద్వారా రాష్ట్ర స్థాయి అసోసియేషన్ ఏర్పాటు కోసం జరుగుతున్న మాజీ సైనికుల ఎన్నికలలో స్టేట్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, ప్రధాన కార్యదర్శిగా ఆంధ్రప్రదేశ్ నావల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ సూరెడ్డి శివ కుమార్ లు పోటీ చేస్తూ తమ నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారిగా నియమింపబడిన కే గోవిందరావు కు అందజేశారు. రాష్ట్రంలో తొలిసారి జరుగుతున్న మాజీ సైనికుల ఎన్నికలను విజయవాడ లోనీ ఫ్రీడం ఫైటర్స్ బిల్డింగ్ లో ఈ నెల 23 వ తేదీన నిర్వహించబడతాయి అని, మార్చి 7 వ తేదీన నోటిఫికేషన్ విడుదల కాగా 13 మార్చి 2025 తో నామినేషన్ లు వేయుటకు చివరి తేదీ గా నిర్ణయించినట్లు సమాచారం. కాగా, స్టేట్



ప్రెసిడెంట్ మరియు సెక్రటరీ అభ్యర్థులు గా ఈరోజు నామినేషన్ దాఖలు చేసిన తాండ్ర మరియు సూరెడ్డి లకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాజీ సైనికులు మరియు మాజీ సైనిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియ జేస్తున్నట్లు సమాచారం.

# వేగంగా కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

మచిలీపట్నం,మార్చి13,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో ఆక్రమణల తొలగింపు పనులు శరవేగంగా జరుగుతున్నాయి.కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా ఈ సారి ప్రభుత్వం ఆక్రమణల తొలగింపులో కఠినంగా వ్యవహరిస్తోంది.పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఉన్న ఆక్రమణలను ఇప్పటికే తొలగించారు.అనంతరం మిగతా కూడళ్లలో వున్న



ఆక్రమణలను తొలగిస్తున్నారు.స్థానిక బట్టాయి పేట సెంటర్లో వున్న బడ్డీ కోట్లను గురువారం తొలగించారు.ఈ కేంద్రంలో చాలావరకు డ్రైనేజీలు ఆక్రమించి చిరువ్యాపారస్థులు తమ బడ్డీ కోట్లను ఏర్పాటు చేసుకున్నారు.వాహనదారులకు ఇబ్బంది కలిగేవిధంగా ఆక్రమణలు వున్నాయి.వీటిని తొలగించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



ఆలేరు మార్చి 13 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శ్రీనివాసపురం లో ఉపాధి హామీ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు పౌలు గారు శ్రీనివాసపురం లో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి మాట్లాడు వారి సమస్యలను అడిగి తెలుసుకున్న ఉపాధి హామీ వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు జూపల్లి పౌల్. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనులకు బడ్జెట్ ను తగ్గిస్తూ వస్తుందని,రాను రాను ఉపాధి హామీలను చాలా వరకు తగ్గించే పరిస్థితి ఉన్నదని తెలియజేయడం జరిగింది.వేసవి కాలం అయినందున ఎక్కువ ఎండల కారణంగా పని చేసే చోట నీటి వసతిని ఏర్పాటు చేయాలని,ఎండాకాలమైనందు వలన భూమి చాలా గట్టిగా ఉన్నందునా వాళ్ళు గడ్డపారతో తవ్వడం వలన చేతులకు పొక్కులు వస్తున్నాయని అలాగే వారు డిహైడ్రేషన్ కు గురవడం జరుగుతుందన్నారు.కావున ఆశ వర్కర్ ల ద్వారా మందులను ఫస్ట్ ఎయిడ్ కిట్ లను ఏర్పాటు చేయాలని అన్నారు.ప్రతి జాబ్ కార్డుకు 210 దినాలు కావాలని తప్పనిసరిగా దినసరి వేతనము 600 రూపాయలు ఇవ్వాలని వేరే రాష్ట్రాలలో ఇదేవిధంగా ఇస్తున్నారని,కొద్దిరోజులు పనికి పోకుండా ఉంటే జాబ్ కార్డులు తీసేస్తున్నారని అన్నారు.వారి వెంట వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ,సిహెచ్.ముకుంద, సిహెచ్.ఆంజనేయులు,కనకయ్య,స్వామి,ప్రకాష్,శ్రీకాంత్,రాజు,సంజీవులు,నీలవ్వ,కళమ్మ,పావని,సిహెచ్.సత్తయ్య,వడ్ల శ్యామల,ఓడుగుల లక్ష్మి,మల్లం రాజమ్మ,పోతారం అంజన్న తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న దొంగిలించబడిన సెల్ ఫోన్ల రికవరీ,యజమానులకు అందజేత








చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్)మార్చి:13 పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఐపీఎస్ , ఆదేశాల మేరకు సుమారు 31.22 లక్షల విలువైన 223 దొంగిలింపబడిన మరియు పోగొట్టుకున్న సెల్ ఫోన్లను రికవరీ చేసిన పల్నాడు జిల్లా పోలీసులు(13.03.2025) జిల్లా పోలీస్ కార్యాలయము నందు బాధితులకు అందజేసిన జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు ఐపిఎస్ ,ప్రస్తుత కాలంలో సమాచార చేరవేతకు, వినోదానికి, విజ్ఞాన సమూపార్జన కొరకు మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి. చాలా సందర్భాల్లో ప్రజలు తమ సెల్ ఫోన్లను పోగొట్టుకోవడం లేదా దొంగలింపబడటం వలన చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఏమి చేయాలో దిక్కు తోచలేని పరిస్థితుల్లో పోలీసు వారిని ఆశ్రయిస్తున్నారు.పోలీసు వారు పోయిన సెల్ ఫోన్ల యొక్క వివరాలను బట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి,పోలీస్ వారు వాటిని వెతికి ఎటువంటి రుసుము చెల్లించనక్కరలేకుండా బాధితులకు అందజేస్తున్నారు.బాధితులు ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారుఎవరైనా ప్రజలు తమ మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన ఎడల వెంటనే %జజు×=% వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అదనపు ఎస్పీ (పరిపాలన) %జీ.ఎ%. సంతోష్ , నరసరావుపేట డిఎస్పి నాగేశ్వరరావు, సత్తెనపల్లి డి.ఎస్.పి హనుమంతరావు , గురజాల డిఎస్పి జగదీష్ మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## జి.బి. ఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్- ఐ. ఎమ్.ఎ టాలెంట్ టెస్ట్



తూర్పుగోదావరి జిల్లా మార్చి13 నిజం చెప్తా న్యూస్ అనపర్తి: ఇండియన్ మెడికల్ అసోసియేషన్" ఐ.ఎమ్ ఎ. అనపర్తి శాఖ,జి.బి.ఆర్. విద్యాసంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ఉచిత విద్యాపథకం" ఐ.ఎమ్.ఎ. పాంప్లెట్ -2025 ఐ.ఎమ్.ఎ ప్రెసిడెంట్ ప్రముఖ షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ తాడి రామగుర్రెడ్డి , ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ తేతలి వెంకట రామిరెడ్డి చేతుల మీదుగా గురువారంఆవిష్కరించరు. ఆర్థిక పరిస్థితుల వలన ప్రతిభ ఉండి కూడా నాణ్యమైన విద్యకు దూరమవుతున్న అనపర్తి మండల పరిధిలోని గ్రామాల విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించడానికి ఐ. ఎమ్.ఎ. అనపర్తి శాఖ డాక్టర్ల ఆధ్వర్యంలో ది. 27.04.2025, ఆదివారం ఉదయం 10గం.లకు ఐ.ఎమ్.ఎ పరీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. దరఖాస్తులు 13.03.2025 నుండి 26.03.2025 వరకు ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 5 గం.ల లోపులి ది అనపర్తి ఎడ్యుకేషనల్ సొసైటీ" వారిచే నిర్వహించబడుతున్న జి.బి.ఆర్ విద్యా సంస్థలు-అనపర్తి వారి ఆఫీస్ నుండి ఎవరైనా పొందవచ్చును. దరఖాస్తులు అక్కడే పూర్తిచేసి రిజిస్ట్రేషన్ చేయించుకోవలెను. అన్ని వివరములు రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద తెలియజేయబడును. ఐ.ఎమ్.ఎ-2025 పరీక్ష పాంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమంలో జి.బి.ఆర్.డిగ్రీ విద్యాసంస్థల డైరెక్టర్ కె .హరినాథ్ రెడ్డి , జి.బి.ఆర్ స్కూల్స్ డీన్ జి.హరిప్రసాద్ , మేనేజ్మెంట్ ఇంచార్జి కె.వెంకటరెడ్డి,జి.బి.ఆర్ స్కూల్స్ హెచ్ఎం రామారావు , కోఆర్డినేటర్ ప్రశాంతి రెడ్డి , జి.బి.ఆర్ విద్యాసంస్థల ఏ ఓ ఆచారి పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి దుబాయ్ గ్రూప్ ఆర్థిక సాయం



చందుర్తి మార్చి 13(నిజం న్యూస్): చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని అసినిపర్తి దేవయ్య ఇటీవల అనారోగ్యంతో ఐదు రోజుల క్రితం మరణించాడు, అతనిది చాలా బీద కుటుంబం కావడంతో అంత్యక్రియలు కూడా చందాలు వేసుకొని జరిపించారని తెలుసుకొని మల్యాల గ్రామ అభివృద్ధి కమిటీ దుబాయ్ గ్రూపు వారు అతని భీద స్థితిని గమనించి అతనికి ₹10,200 నగదును అలాగే 50 కిలోల రైస్ బ్యాగులను అందజేశారు, ఈ కార్యక్రమంలో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య, ఏఎస్ఐ తో పాటుగా దుబాయ్ గ్రూప్ యొక్క ఆర్గనైజర్లు మాదం బాబు, కొడగంటి గంగాధర్, లోకోజు సతీష్, పాటి సుధాకర్, ఈసరి శ్రీనివాస్, కోన నర్సయ్య, మాదం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తర్వాతనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా నిరసన దీక్షలు



చందుర్తి మార్చి 13(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రంలో గత మూడు రోజుల నుండి ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిరసన దీక్ష లు చేయడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజుల నుండి నిరసన దీక్షలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తర్రే శంకరయ్య మాదిగ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లింగంపల్లి బాబు మాదిగ, చందుర్తి మండల ఉపాధ్యక్షులు అవునూరి రాజు మాదిగ, ప్రచార కార్యదర్శి లింగంపల్లి శంకర్ మాదిగ, చందుర్తి విలేజ్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు లింగంపల్లి బాబు మాదిగ, చందుర్తి ఎస్సీ కుల అధ్యక్షులు నేరళ్ల దేవయ్య మాదిగ, వర కుమార్, డప్పుల రవీందర్, కాదాసు రాజయ్య, మల్యాల రాజయ్య, తదితరులు పాల్గొన్నారు

## బిట్స్ లో ముందస్తుగా హెూలీ సంబరాలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 13:స్థానిక భూపాలపల్లి పట్టణంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ లోని విద్యార్థులు ముందస్తుగా హెూలీ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులందరూ ఒకరికి ఒకరు హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రంగులు చల్లుకున్నారు. స్థానిక ప్రిన్సిపాల్ ఎన్.రాజేష్ కుమార్ ఈ హెూలీ వేడుకలను చిన్నారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ హెూలీ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనంద హరివిల్లులు నింపాలని, హెూలీ వేడుకలను ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించుకోవాలని, తల్లిదండ్రులకు తెలియకుండా దూరప్రాంతాలకు వెళ్ళకూడదని ఈ సందర్భంగా విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. బాలాజీ విద్యాసంస్థల పోషక మహాశయులందరికీ హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన శ్రీభాష్యకార సిద్ధాంత పీఠాధిపతులు

నిజంచెప్తాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి మార్చి13 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో తూర్పు తిరుమలగా దినదిన అభివృద్ధి చెందుతున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని శ్రీభాష్యకార సిద్ధాంత పీఠాధిపతులు పరమహంస పరివ్రాజకాచార్యులు అనన్తశ్రీవిభూషిత శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీరామచంద్ర రామానుజ జీయర్ స్వామిసందర్శించారు.30వ వానమామలై పీఠాధిపతులైన త్రిదండి కలియన్ రామానుజ జీయర్ స్వామి దగ్గర 1998వ సంవత్సరంలో సన్యాసాశ్రమాన్ని స్వీకరించి కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వర స్వామి వారి యొక్క ప్రత్యక్ష ఆజ్ఞతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని వారి ఆరాధ్య దైవంగా చేసుకొని వారికి గోవిందుడు అని నామకరణం చేసి 2000 సంవత్సరంలో పశ్చిమగోదావరిజిల్లా భీమవరం పట్టణంలో శ్రీ ,భూ,గోదా సమేత గోవింద పెరుమాళ్ళ కృపతో శ్రీభాష్యకార సిద్ధాంత పీఠాన్ని స్థాపించి భగవద్రామానుజ సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తూ ఎంతోమందిని ఉజ్జీవింపచేస్తున్నారు శ్రీ స్వామివారు లోకకళ్యాణార్థం ఫాల్గుణమాసంలో లక్ష్మీ అమ్మవారి తిరునక్షత్ర సందర్భంగా ప్రతి సంవత్సరం 250 గ్రామములు పాదయాత్ర పూర్వక భిక్షా పర్యటన చేసి ఆ ద్రవ్యంతో శ్రీమహాలక్ష్మి యాగమును నిర్వహించేవారు అలాగే ఎంతోమంది విద్యార్థులకు విద్యాదానం, ఎంతోమంది కుటుంబాలకి ఆర్థిక సహాయం అందిస్తూ శ్రీరామచంద్రుడి మార్గాన్ని అనుసరించిన భగవద్రామానుజుల మార్గంలో నడుస్తూ ధర్మ రక్షణ కోసం ఎన్నో ప్రాంతాల్లో గోవింద క్షేత్రం అనే పేరుతో ఎన్నో ఆలయాలని ప్రతిష్ట చేశారు. గురువారం నాడు బలభద్రపురం ఆలయాన్ని సందర్శించి ఆయన తిరిగినా ఆలయాల్లో కన్నా



శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వేంకటేశ సమో దేవో నభూతో నభవిష్యతి బలభద్రపురం తూర్పు తిరుమల వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండ నాస్తి కించనఅని తెలియజేశారు జీయర్ స్వామివారిని ఆలయ కమిటీ వారు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు

# జగన్ అత్యాశ, అనాలోచిత నిర్ణయాల దుష్పరిణామాలే రాష్ట్ర విద్యుత్ రంగాన్ని, ప్రజల్ని ఇప్పటికీ పట్టిపీడిస్తున్నాయి

**- మాజీమంత్రి ప్రత్తిపాటి.**

చిలకలూరిపేట నియోజకవర్గ ప్రతినిధి రావిపాటి రాజా (నిజం న్యూస్) మార్చి:13- 5 ఏళ్లలో జగన్ ప్రజలపై మోపిన విద్యుత్ ఛార్జీల భారం రూ.1,29,000కోట్లు : ప్రత్తిపాటి. - ఎక్కువ ధరకు ప్రైవేట్ సంస్థల నుంచి విద్యుత్ కొని, తనకు వచ్చిన కమీషన్ల సొమ్మును తాడేపల్లిలో లెక్కపెట్టుకుంటున్నాడు : ప్రత్తిపాటి.- ఎదుటివారి కన్ను పొడిచి ఆనందించాలనుకున్న జగన్ రెండుకళ్లను గత ఎన్నికల్లో ప్రజలు పొడిచారు : ప్రత్తిపాటి.- రాష్ట్ర టెక్స్ టైల్ రంగాన్ని ఆదుకోవడంపై ప్రభుత్వం వెంటనే కేంద్రంతో సంప్రదింపులు జరపాలి: పుల్లారావు- ఉమ్మడి గుంటూరు జిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్ల చోరీ సమస్య ఎక్కువైంది : పుల్లారావ- దొంగతనాలకు పాల్పడేవారిపై ప్రభుత్వం పీడీ యాక్ట్ లు నమోదుచేయాలి. రైతుల మోటార్లు కొనే వారిపై కూడా కఠినచర్యలు తీసుకోవాలి : పుల్లారావు. దేశంలో ఏ ముఖ్యమంత్రికి లేని అవగాహన విద్యుత్ రంగంపై చంద్రబాబుకు ఉందని, ఆ అనుభవంతోనే రాష్ట్ర విభజన తర్వాత 22 మిలియన్ యూనిట్ల లోటులో ఉన్న ఆంధ్రప్రదేశ్ ను 2019లో ఆయన దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం శాసనసభలో విద్యుత్ రంగం స్థితిగతులపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర టెక్స్ టైల్ రంగం సమస్యలతో పాటు, ఉమ్మడి గుంటూరుజిల్లాలో మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్ల చోరీ సమస్యను కూడా మాజీమంత్రి సభద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.చంద్రబాబు హయాంలో మిగులు విద్యుత్ రాష్ట్రం.. జగన్ పాలనలో కోతలు, ప్రజలపై భారీ వాతలకు కేంద్రంగా మారింది..." చంద్రబాబు మిగులు విద్యుత్ గా మార్చిన రాష్ట్రాన్ని జగన్ తన హయాంలో విద్యుత్ కోతలకు కేంద్రంగా మార్చాడు. చంద్రబాబు ఇతర రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేసే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్తే, జగన్ తన అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ రంగాన్ని దారుణంగా దెబ్బతీశాడు. పీపీఏల రద్దు నిర్ణయంతో రాష్ట్ర విద్యుత్ రంగాన్ని కోలుకోలేనివిధంగా దెబ్బతీసిన జగన్, సోలార్ పవర్ ప్లాంట్లపై దాడులకు పాల్పడి, విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల మూసివేతే లక్ష్యంగా వ్యవహరించాడు. తనకు గిట్టని వ్యక్తులు, సంస్థలే లక్ష్యంగా రాష్ట్రంలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థల్ని, వాటి యాజమాన్యాన్ని జగన్ ఇబ్బందులకు గురిచేసి, బిల్లులు కూడా చెల్లించకుండా వేధించి అంతిమంగా రాష్ట్రానికి చీకట్లు మిగిల్చాడు. ఎదుటివాడు ఒక కన్ను పొడిచి ఆనందించిన జగన్ రెండుకళ్లను ప్రజలు గత ఎన్నికల్లో పొడవడం జరిగింది. జగన్ చర్యలతో తానేమీ నష్టపోలేదు. విద్యుత్ ను అధికధరకు కొన్నమందబుద్ధి చర్యల ప్రభావాన్ని నేటికీ రాష్ట్రప్రజలు అనుభవిస్తున్నారు. తాను పెంచిన ఛార్జీల భారం ప్రజలపై మోపిన జగన్, వారినుంచి ముక్కుపిండి మరీ విద్యుత్ ఛార్జీలు వసూలు చేశాడు.


### జగన్ ఐదేళ్లలో ప్రజలపై రూ.1,29,000కోట్ల భారం మోపాడు...

ట్రూ అప్ ఛార్జీలు, నెలవారీ సర్దుబాట్లు, యూనిట్ ఛార్జీల..ఇతరత్రా పేర్లతో ఐదేళ్లలో రూ.1,29,000 కోట్ల భారం మోపాడు. జగన్ అత్యాశతో పాటు, అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు ఈ భారం భరించలేక విసిగిపోయారు. ప్రైవేట్ సంస్థల నుంచి అధిక ధరకు విద్యుత్ కొని, తనకు రావాల్సిన కమీషన్లు దండుకొని జగన్ ఆ సొమ్మును లెక్కపెట్టుకుంటూ తాడేపల్లిలో కూర్చు న్నాడనేది వాస్తవం.

### 2014-19 మధ్య చంద్రబాబు ప్రజలపై పైసా విద్యుత్ ఛార్జీలు వేయలేదు..

చంద్రబాబు హయాంలో 2014-19 మధ్య ప్రజలపై పైసా విద్యుత్ ఛార్జీల భారం వేయలేదు. ఆనాడు ప్రతిపక్షాలు కూడా ఈ అంశంపై మాట్లాడటానికి సాహసం చేయలేదు. కానీ జగన్ తన హయాంలో ప్రజలపై లక్షా29వేలకు పైగా వేసిన భారం వల్ల నేటికీ రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ కోలు కోవడానికి చాలా సమయం పడుతుంది. కూటమిప్రభుత్వం క్రమక్రమంగా రాష్ట్ర విద్యుత్ రంగాన్ని సంస్కరిస్తూ, ప్రజలపై భారం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తోంది.

### రాష్ట్ర టెక్స్ టైల్ రంగం దుస్థితిని కేంద్రానికి



### తెలియచేసి, పరిశ్రమలను ఆదుకునే దిశగా ప్రభుత్వం చర్యలు వేగవంతం చేయాలి..

రాష్ట్ర టెక్స్ టైల్ రంగం సమస్యలపై నిన్న కూడా సభలో మాట్లాడాను. ప్రత్యేకంగా రాయితీలు, విద్యుత్ సబ్సిడీలు ఇస్తే తప్ప రాష్ట్ర టెక్స్ టైల్ రంగం బతకదని ప్రభుత్వానికి తెలియచేస్తున్నా. కేంద్రప్రభుత్వం కూడా సహాయసహకారాలు అందిస్తేనే ఏపీలో టెక్స్ టైల్ రంగం పుంజుకుంటుం ది. తమిళనాడు టెక్స్ టైల్ రంగాన్ని అక్కడి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం వల్ల, అక్కడ 40 శాతం పరిశ్రమలు మూతపడ్డాయి. బ్యాంకుల ఎన్.పీ.ఏల వల్ల రికవరీ లేక పరిశ్రమలు మూత పడితే, అంతిమంగా నష్టపోయేది ఆ పరిశ్రమలపై ఆధారపడి బతికేవారే. రాష్ట్ర టెక్స్ టైల్ రంగం బతికి బట్టకట్టాలంటే సమస్యను ముఖ్యమంత్రి గారు, ప్రధానమంత్రిగారి దృష్టికి తీసుకెళ్లాలని సభాముఖంగా విజ్ఞప్తిచేస్తున్నాను. పదేపదే సమస్య గురించి చెప్పడానికి కారణం వేలాది మంది ఈ పరిశ్రమల్ని నమ్ముకొని బతుకుతుండటమే. టెక్స్ టైల్ రంగాన్ని నమ్ముకొని, ముఖ్యంగా గుంటూరు, పల్నాడు జిల్లాల్లో పని చేయడానికి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి వేలసంఖ్యల వచ్చి పనిచేస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో టెక్స్ టైల్ రంగం బలోపేతానికి, నిలబెట్టడానికి అక్కడి ప్రభుత్వాలు చేపట్టిన చర్యలపై కూడా ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

# వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ముందస్తు హెూలీ సంబరాలు

చందుర్తి మార్చి 13(నిజం న్యూస్): చందుర్తి మండల కేంద్రం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు హెూలీ సంబరాలు నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులు ఒకరికి ఒకరు ఆనందంతో రంగులను చల్లుకొని హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కరస్పాండెంట్ రాజూరి సద్గుణ చారి మాట్లాడుతూ... పాఠశాలలో హెూలీ పండుగను జరుపుకోవడం చాలా ఆనందంగా ఉన్నదని అన్నారు ప్రతి సంవత్సరం పాఠశాలలో హెూలీ పండగను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. పిల్లలకి చిన్ననాటి నుండి పండగల యొక్క ప్రత్యేకతను తెలుపాలని అన్నారు. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండగల్లో ఇది ఒకటి. హెూలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం అని పిల్లలకు తెలిపారు.



హెూలీని హెూళికా పూర్ణిమ గా కూడా పిలుస్తారు ప్రతి సంవత్సరం పాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే ఈ పండుగను హెూలీ, కాముని పున్నమి, డోలికోత్సవం అని కూడా అంటారు అని పిల్లలకి వివరించారు. ఈ సంబరాలలో



పిల్లలతోపాటు పాఠశాల సిబ్బంది కూడా అత్యంత ఉత్సాహంతో పిల్లలతో కలిసి ఆడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు....

# చందుర్తి ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్...

**- ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి వినయ్ కుమార్...**

చందుర్తి మార్చి 13(నిజం న్యూస్) :చందుర్తి మండల కేంద్రంలోని పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ, హర్యానా సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రత్యేక వస్త్రధారణలో విద్యార్థులు పాఠశాలకు వచ్చి అందర్నీ అలరించారు. వారు తయారుచేసిన వంటకాలను పాఠశాలలో ప్రదర్శించారు. హర్యానా ఆహారపు అలవాట్లకు సంబంధించి దాదాపు 20 రకాల వంటకాలతో పాటు తెలంగాణ కు సంబంధించిన పిండి వంటకాలను విద్యార్థులు ప్రదర్శించారు. రెండు రాష్ట్రాలకు సంబంధించిన వంటకాలను పోల్చుకొని రెండు రాష్ట్రాల సంస్కృతి సాంప్రదాయాలపై విద్యార్థులు అవగాహనను పెంచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాధికారి వినయ్ కుమార్, మూడపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం, సనుగుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, చందుర్తి మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరై విద్యార్థుల వేషధారణ చాలా బాగుందని అన్నారు. వారు తయారు చేసిన వంటకాలను తిని చూసి విద్యార్థులను అభినందించారు. తెలుగు పదాలను హర్యానా భాషల్లోకి ట్రాన్స్లేట్ చేస్తూ మాట్లాడిన ఐదవ తరగతి విద్యార్థి సాత్విక్ ను మండల విద్యాధికారి వినయ్ కుమార్ అభినందిస్తూ తన సొంత పెన్నుని బహుకరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఒక రాష్ట్రం గురించి మరో రాష్ట్రంలో తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని అన్నారు. హర్యానాకు సంబంధించిన విషయాలు మనం నేర్చుకున్నట్లే.. మన తెలంగాణ పండగ బతుకమ్మ మరియు సంస్కృతి సంప్రదాయాలను వాళ్ల విద్యార్థులు కూడా నేర్చుకుంటారని అన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలు మన రాష్ట్రం వరకే పరిమితం కాకుండా దేశమంతా తెలియాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని



రూపొందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఎం శ్రీ చందుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వేముల సుజాత, గొల్లవాడ ప్రధానోపాధ్యాయులు గుర్రం బాలకిషన్, ఉపాధ్యాయులు ప్రసాద్, కొత్తూరి శ్రీధర్, రాకం రవి, కాపిల్ల నరేష్, అనిత, స్వప్న, మమత, జ్యోతి, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్సై శివను సన్మానించిన ఎస్పీ...

**- గ్రూప్-2 పరీక్షలో 25వ ర్యాంక్ సాధించిన ఎస్.ఐ. శివను సన్మానించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్,**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 13, (నిజం న్యూస్).గ్రూప్-2 పరీక్షలో ప్రతిభ చూపించి 25వ ర్యాంక్ సాధించిన ఎస్.ఐ. శివను జిల్లా పోలీస్ అధికారి సుధీర్ రాంనాథ్ కేకన్, అభినందించి ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, క్రమశిక్షణ, కఠిన సాధన, పట్టుదల ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చని తెలిపారు.మహబూబాబాద్ టౌన్ ఎస్సై శివ తన విధులను నిర్వహిస్తూ చదువుపై ఆసక్తి కనబరచి ఉన్నత ర్యాంక్ సాధించడం ఇతర పోలీస్ అధికారులకు ప్రేరణగా నిలుస్తుందని ఎస్పీ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డీసీఆర్బి ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,టౌన్ సీఐ దేవేందర్, ఆర్.ఐలు నాగేశ్వర్రావు, అనిల్, పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో మూరిపంగా ముందస్తు హెూలీ



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 13: భూపాలపల్లి కేంద్రం లోని హైటెక్ కాలనీ లోని అంగన్వాడీ సెంటర్ నందు, ముందస్తుగా హెూలీ పండుగ అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి అత్యంత ఉత్సాహంగా పిల్లలతో ఆట పాటలతో జరిపించారు. విజయలక్ష్మీ మాట్లాడుతూ.. హెూళీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంటుంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాదు, అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది. శివుడి కామదహనం, హెూళికా దహనం, రాధా కృష్ణుల రంగుల ఆటలు ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి. హెూళీ సామాజిక ఐక్యత, ఆనందం, కుల మత బేధాలు లేకుండా జరిపే పండుగ అని, సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది అని పిల్లల తల్లుల తో సహాపాట్యంగా వివరించారు. మాత్రుమూర్తులందరు అంగన్వాడీ టీచర్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ పిల్లలు మరియు మాతృమూర్తులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



గూడూరు ప్రతినిధి మార్చి 13 నిజం చెబుతాం గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రు గూడెం లో నూతన సిసి రోడ్డు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్ములు నాయక్ వారితోపాటు గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎం డి రసూల్. గూడూరు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య. ప్రచార కమిటీ అధ్యక్షులు ఎలమందల శ్రీనివాస్. టౌన్ కార్యదర్శి సురా శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల రాములు. మాజీ వార్డు మెంబర్ సుధాకర్.శివరాత్రి శ్రీను. రామచంద్రు. రాచర్ల నాగయ్య. ఎలమందల సమ్మయ్య. ప్రశాంత్ .షాజహాన్.మధుకర్. కాంత చారి. మండల శ్రీను. ఇట్టి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## నర్సంపేట లో శ్రీశ్రీశ్రీ ఆత్మూరి మోళ్ళ మాంబ గారి జయంతి వేడుకలు



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 12(నిజం చెపుతాం )సంస్కృతంలో ఉన్న రామాయణాన్ని 15 రోజుల్లో అందరికీ అర్థమయ్యే విధంగా తెలుగులోకి అనువదించిన కుమ్మరి ముద్దుబిడ్డ శ్రీశ్రీశ్రీ ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు వరంగల్ జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షులు రుద్రారపు కుమారస్వామి ప్రజాపతి ఆద్వర్యం లో నర్సంపేట నెక్కొండ రోడ్డు లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మండలాల్లో మొల్లమాంబ విగ్రహాలు ఏర్పాటు చేయాలని, కుమ్మరి కుల ఐక్యతను చాటుకోవాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల అధ్యక్షులు చెలుకూరి బిక్షపతి ప్రజాపతి,పాలడుగుల నాగరాజు ప్రజాపతి, లింగాల మాధవ శంకర్ ప్రజాపతి,వనపర్తి శోభన్ కుమార్ ప్రజాపతి,నెక్కొండ మండల అధ్యక్షులు సాంబయ్య ప్రజాపతి, దుగ్గొండి మండల అధ్యక్షులు ఎర్రయ్య ప్రజాపతి, పాలడుగుల శివకుమార్ ప్రజాపతి తదితరులు ముఖ్య నాయకులు పాల్గొని పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు.

# కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించి అమలు చేయాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 13,( నిజం న్యూస్).పెరుగుతున్నధరలకనగుణంగా 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంటు పరిధిలో ఉన్న కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలుగా నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో కనీస వేతనాల జీవోలను సవరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 73 షెడ్యూల్డ్ ఎంప్లాయిమెంట్ పరిధిలో పనిచేస్తున్న కోటి 20 లక్షల మందికి వర్తించే జీవోలను పెరుగుతున్న ధరలకనుగుణంగా 2012 నుంచి నేటి వరకు సవరించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. కనీస వేతన జీవోలను సవరించి 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు కనీస వేతనాలను ప్రతిపాదనలకే పరిమితం చేసిందన్నారు. గత ప్రభుత్వం లాగే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం యజమానులకు అనుకూలంగానే వ్యవహారిస్తుందని అన్నారు. పారిశ్రామిక యాజమానులకు లాభాలు కూడబెట్టెందుకే కనీస వేతన జీఓలను సవరించడం లేదని ఆరోపించారు.కనీస వేతన సలహా మండలంలో కార్మికుల పక్షాన పోరాడే సిఐటియు వంటి కార్మిక సంఘాలను విస్మరించారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు కార్మిక కోడ్ ల వలన కార్మికులు హక్కులను కోల్పోతారని కనీస వేతనం అడిగే హక్కు, సంఘం పెట్టుకునే హక్కు కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు జిల్లా



నాయకులు కుమ్మరికుంట్ల నాగన్న, సమ్మెట రాజమౌళి, తోట శ్రీనివాస్, మల్లయ్య, జనార్ధన్, రాములు, సారయ్య, సుధాకర్, జానీ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన అడిషనల్ కలెక్టర్

ఏటూరునాగారం(ములుగు) మార్చి13 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి అధ్యక్షతన యాసంగి 2024 - 25 కాలమునన్నాహక సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కాంట తార్పోలిన్, మంచినీరు ప్రతి కొనుగోలు కేంద్రం నందు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ కూడా అందుబాటులోఉండవలసిందిగా సంబంధిత శాఖ అధికారులకు మరియు స్టేట్ హెూల్డర్స్ కు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రంలో సదుపాయాలను కల్పించవలసిందిగా ఆదేశించినారు. ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి మిల్లు ట్యాగ్ చేయబడిన రైస్ మిల్లు పంపవలసిందిగాఆదేశించారు.ఇందులో వరి కొనుగోలు సేకరణలో భాగస్వాములైన, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, జిల్లా పౌర సరఫరాధికారి, జిల్లా మేనేజర్ పౌర





సరఫరాల సంస్థ ములుగు, డిస్ట్రిక్ట్ కోపరేటివ్ ఆఫీసర్, డిస్టిక్ రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్, మేనేజర్ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్, హార్టికల్చర్ ఆఫీసర్, డిస్టిక్ మార్కెటింగ్ ఆఫీసర్





డిస్టిక్ అగ్రికల్చర్ ఆఫీసర్ ఎఫ్ సి ఐ మేనేజర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మరియు జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు ప్రతినిధులు హాజరయ్యారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**-ఎస్ఎఫ్ఐ**

**- ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు. లక్ష్మణ్ నాయక్**

**- పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ.**

గూడూరు ప్రతినిధి మార్చి 13 నిజం చెబుతాంమార్చి 23వ తేదీన జరిగే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.... ఎస్ఎఫ్ఐ నాయకులు అనేక ఉద్యమాల్లో పాల్గొని అక్రమ కేసులను ఎదుర్కొంటున్నారన్నారు గతంలో ఎస్ఎఫ్ఐ లో పనిచేసిన వారందరూ సమ్మేళనంగా ఏర్పడడం శుభ పరిణామం అని తెలిపారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఏర్పడ్డ ఎస్ఎఫ్ఐ సంఘంలో విద్యార్థుల సమస్యల కోసం గూడూరులో ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్ద ఎత్తున ఉద్యమించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎస్ఎఫ్ఐ మాజీ కార్యదర్శి బానోతు రాజన్ గూడూరు మండల మాజీ కార్యదర్శి మంగ మహేందర్, మండల మాజీ అధ్యక్షులు బట్టు సురేందర్ బోడ వీరన్న, వీరన్న అశోక్ జిల్లా



కార్యదర్శి పుట్ట మధు సురేష్ పాల్గొన్నారు

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నిండుకుండల చెక్ డ్యామ్ లు...


**- నేడు పంటలు ఎండిపోతుంటే నిస్సహాయ స్థితిలో రైతులు**

**- రైతు మొగిలిన్న ను ఫోన్ లో పరామర్శించిన ఆల..**

**- దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 13 (నిజం చెపుతాం)తెలంగాణ తొలి ముఖ్యమంత్రికేసీఆర్ సహకారంతో ఆల వెంకటేశ్వర్ రెడ్డి నేతృత్వంలో దేవరకద్ర నియోజకవర్గంలోనాడు నిండు కుండల్లా చెక్ డ్యామ్ లు.. వాగుల్లో కిలోమీటర్ల మేర సాగునీరు, కే ఎల్ ఐ.. ద్వారా , కోయిల్ సాగర్ లిఫ్ట్ లతో సాగునీళ్లను నీళ్లను చూసి రైతుల కళ్ళల్లో ఆనంద భాష్పాలు...

నేడు పంటలు ఎండిపోతుంటే నిస్సహాయ స్థితిలో రైతు కంట కన్నీరు..పంట ఎండిపోయి తీవ్ర దుఃఖంలో వున్న రైతు మొగిలిన్న ను ఫోన్ లో పరామర్శించిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల..కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడుతా ధైర్యంగా వుండండి అని భరోసా ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ..అసెంబ్లీ జరుగుతున్న సందర్బంగా బీ ఆర్ ఎస్ పార్టీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని రైతుకి తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఆల...దేవరకద్ర నియోజకవర్గం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం డోకూరు గ్రామం లో కోయిల్ సాగర్ ఎడమ కాలువ నీళ్లు రాక వరి ఎండిపోయి రైతులు పుట్టెడు దుఃఖం లో ఉన్నారు.రైతు మొగిలన్న ఏడుస్తూ మాట్లాడిన వీడియో వివిధ మాధ్యమాలలో చూసి చలించిపోయిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి... వెంటనే రైతు మొగిలిన్న ను ఫోన్ లో పరామర్శించి ధైర్యం చెప్పారు.రైతు మొగిలిన్న తన బాధను ఆల వెంకటేశ్వర్ రెడ్డి కి చెప్పుకున్నాడు.నాలుగు ఎకరాల్లో పంట వేస్తే మొత్తం ఎండిపోయిందని..పంట కాపాడుకోవడానికి బోర్లు వేస్తే అట్లా ఫలితం లేకపోవడం తో మూడు లక్షలకు పైగా నష్టపోయానన్నారు. నీళ్లు వదలమని చేతులు జోడించి వేడుకున్న అటు ప్రస్తుత ఎమ్మెల్యే, ఇటు అధికారులు కనికరించలేదన్నాడు. ఎమ్మెల్యే చుట్టూ నాలుగైదు సార్లు తిరిగి పంట పొట్ట దశలో ఉందన్న... రెండు రోజులు నీళ్ళిడిస్తే బయటపడతాం అని వేడుకున్న వినలేదని ఆవేదన వ్యక్తం చేసాడు.బీ ఆర్ ఎస్ హాయం లో ఒక్క ఫోన్ చేస్తే కోయిల్



సాగర్ ప్రాజెక్ట్ లో 16 ఫీట్ ల నీళ్లు వున్నప్పుడు కూడా నీళ్లు వదిలారని...ఇప్పుడు 20 ఫిట్ ల పైన వున్నా కూడా నీళ్లు వదలట్లేదని రైతు మొగిలిన్న,మాజీ ఎమ్మెల్యే తో దృష్టికి తీసుకొచ్చారు..గ్రామం లోని రైతులు ధైర్యంగా ఉండండి,మిగతా పంటలు కాపాడుకునే విధంగా ప్రాజెక్ట్ అధికారులతో మాట్లాడుతానని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి రైతులకు భరోసానిచ్చారు.

# రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి..ఎమ్మార్పీఎస్

నాగర్ కర్నూల్13 (నిజం చెపుతాం )మహాజన సోషలిస్టు పార్టీ ,ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మూడవ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయిమాదిగల ద్రోహి సిఎం రేవంత్ రెడ్డి ఖబర్దార్ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూపు1,గ్రూపు2,గ్రూపు3 లతో పాటు అన్ని రకాల ఉద్యోగా పరీక్ష ఫలితాలను నిలుపుదల చేయాలిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి. ఎమ్మార్పీస్ జిల్లా కన్వీనర్ గూట విజయ్ మాదిగ మాట్లాడారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టం వచ్చేంత వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయద్దని మహాజన సోషలిస్టుపార్టీ ,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నాగర్ కర్నూల్ అనంతరం ఈ దీక్షల పాల్గొన్న గూట విజయ్ మాదిగ నిరసన తెలుపుతూ గత సంవత్సరం ఆగస్టు 01న సుప్రీంకోర్టు వర్గీకరణ రాష్టాలు చేసుకునే అవకాశం ఉందని చెంపిన వెంటనే నిండు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి. వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నాడు...డా. జస్టిస్ షమిమ్ అక్తర్ కమిషన్ లో లోపాలను సవరణ చేసి ఈ తెలంగాణ రాష్టంలో మాదిగలు ముప్పై రెండు లక్షలకుపై ఉన్న మాదిగలకు రావాల్సింది 11./. శాంతం కానీ 9./.నిర్ణయంచి మాదిగలను తక్కువ జనాభా చూపెడుతూ మాకు రావాల్సిన వాటాను మాల కులాన్నికి దొచిపెడుతుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం....ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయక ముందే గ్రూపు1,గ్రూపు2,గ్రూపు3లతో పాటు ఇతర అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న ప్రభుత్వం వాటిని వెంటనే వాయిదా వేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తాం...ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు దానం జగన్ రాజు



మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ యాకోబు, వెంకటయ్య, చివిటి రమేష్, బైండ్ల మహేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు శేఖర్ మాదిగ,ఆంజనేయులు,మొల్గరా శ్రీశైలం, ఏదిరే భీమ్ రాజు, బోనాసి రాజు,మధు కొంగరి, సోషల్ మీడియా జిల్లా నాయకులు అర్జున్ మాదిగ,తదితలురు పాల్గొన్నారు.

# మహిళా అభివృద్ధే సమాజ అభివృద్ధి..



**- రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 13 (నిజం చెపుతాం)రూరల్ డెవలప్మెంట్ సొసైటీ డైరెక్టర్ చిన్నమ్మ థామస్ ఆధ్వర్యంలో సఖి సెంటర్ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ విచ్చేసి మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో ఉండాలని , సమాజంలో మహిళలు సగభాగం ఉన్నారని అభివృద్ధి మరియు స్వావలంబనలో కూడా మహిళలు సగభాగం కావడానికి వారికి తగిన అవకాశాలను కల్పించాలని , సమాజం ఒక దేవాలయం ప్రతి మనిషి దైవంతో సమానమని , ప్రతి మనిషి ప్రకృతిని పర్యావరణాన్ని ఆధ్యాత్మికత దృష్టి కోనంతో చూడాలని దీనివల్ల సమాజంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు మరియు నేరాలు ఘనంగా తగ్గుతాయని మరియు మహిళలకు గౌరవం భద్రత రక్షణ కలుగుతుందని వేద కాలంలో మహిళలకు అగ్రస్థానం కల్పించబడిందని ప్రస్తుత ఆధునిక కాలంలో కూడా మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతూ అగ్రస్థానంలో నిలుస్తున్నారని , మహిళల అభివృద్ధితో పాటు ఈ సమాజ అభివృద్ధి మరియు సంక్షేమం ప్రతి ఒక్క పౌరునిపై ఉందని పౌరులు హక్కులు మాత్రమే కాకుండా తమ విధులను గుర్తించి బాధ్యతగా మెలగాలని సూచించారు.రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో ఆనందదాయకమని ఈ సందర్భంగా తెలుపుతూ తమ వివిధ ప్రాజెక్టుల లోని మహిళా సిబ్బందిని ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు, మహిళలు విద్యావంతులుగా మారడం వల్ల సమాజంలో చైతన్యము మరియు అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, సఖి కేంద్రం నిర్వహికురాలు కవిత, జువైనల్ జస్టిస్ బోర్డ్ మెంబర్ గిరిజ ప్రితి, జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్ వనజ కుమారి, ప్రముఖ డాక్టర్ గైనకాలజిస్ట్ నిర్మల విల్లింగ్ స్టాన్, సఖి కేంద్రం సిబ్బంది,రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వనపర్తి, జోగులాంబ గద్వాల, మహబూబ్నగర్ సిబ్బంది పాల్గొన్నారు

# ఫారం 6, 7, 8 అప్లికేషన్లను మార్చ్ 21 లోపు పరిష్కరించాలి



**- జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 13 (నిజం చెపుతాం)గురువారం తెలంగాణ ఎన్నికల సీఈఓ సుదర్శన్ రెడ్డి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యంలతో కలిసి హాజరయ్యారు.సీఈఓ మాట్లాడుతూ మార్చ్ 19 లోపు ఈఆర్వో స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం పూర్తిచేయాలని చెప్పారు. మార్చి 22 లోపు జిల్లా ఎన్నికల అధికారి స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఫారం 6, 7, 8 అప్లికేషన్లను మార్చి 21 లోపు పరిష్కరించాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించే సమావేశంలో వారి నుంచి వచ్చే అభ్యంతరాలను స్వీకరించి పరిష్కారం చేయాలని సూచించారు.సమావేశంలో తహసిల్దార్ కిషన్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 13(నిజం చెపుతాం)వనపర్తి నియోజకవర్గంలో శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొని శ్రీరంగ నాయక స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి,శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా వనపర్తి సంస్థానాధీషులు ప్రతి సంవత్సరం సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు.వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలోని శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి ఏటా ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది.వనపర్తి సంస్థానాధీషులు సాంప్రదాయ బద్ధంగా ఘనంగా నిర్వహిస్తారు ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా 30 అడుగుల ఎత్తు ఉండే రథాన్ని ప్రత్యేకంగా ఊరేగించడం ఆనవాయితీగా వస్తుంది శ్రీ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు గురువారం రోజు భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది.తెలంగాణ ప్రజలకు వనపర్తి నియోజకవర్గ ప్రజలకు శ్రీ రంగనాయక స్వామి ఆశీస్సులు ఉండాలని మొక్కుకోవడం జరిగింది



శ్రీరంగాపురం మండల కేంద్రంలో గెస్ట్ హౌస్ గాని రోడ్లు, పార్కులు రిపేరు చేయవలసి ఉంది మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఒక కోటి 50 లక్షలు తో మినీ ట్యాంక్ బండ్ గాని చరిత్ర ఆత్మక దేవాలయం చుట్టూ టూరిజం డెవలప్మెంట్ చేయవలసి ఉంది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సహకారంతో శ్రీరంగాపురం దేవాలయానికి 10 కోట్లు



కావాలని రిక్వెస్ట్ చేయడం జరిగింది త్వరలోనే వనపర్తికి సీఎం వచ్చినప్పుడు టెంపుల్ పరిసరాలను అన్ని డెవలప్మెంట్ చేయడానికి కృషి చేస్తాం అని మీడియా ముందు తెలిపారుఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల ప్రజలు భక్తులు జిల్లా నాయకులు మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# మాదిగలకు న్యాయం చేయడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత

**- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 4వ రోజు దీక్ష**

**- కొమ్ము చెన్న కేశవులు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 13 (నిజం చెపుతాం)ఉస్మానియా యూనివర్సిటీలో శాంతియుతంగా నిరసన దీక్షలు చేపడుతున్న దీక్షా శిబిరాన్ని ధ్వంసం చేసి ఎంఎస్ఎఫ్ విద్యార్థి నాయకులను అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం.మాదిగలకు రిజర్వేషన్ వాటా జనాభా దామాషా ప్రకారం కల్పించాలని కొమ్ము చెన్న కేశవులు మాదిగ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మచ్చ తిరుపతి మాదిగ ఎమ్మార్పీఎస్ వనపర్తి మండల అధ్యక్షులు జరుగుతున్న రిలే దీక్షలు 4వరోజుకు చేరింది. ఈ దీక్షకు ఉద్దేశించి మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాకే ఉద్యోగాల నియామకాలు చేపట్టాలని లేనిపక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికీ మాదిగలనుండి తిరుగుబాటు వస్తుందని హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భారీ ఎత్తున పోరాటం చేస్తున్న పోరాటం విజయం సాధించిందని సంబరాలు జరుపుకునే తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ముకాస్తూ మాదిగలకు రిజర్వేషన్లలో ద్రోహం




చేస్తూ మాదిగల ఇండ్లలో ఆనందం లేకుండా మాలల పక్షపాతిగా మారిపోయి ఒక నియంత లాగా పాలిస్తున్నాడని రేవంత్ రెడ్డి పాలన ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి దించే సత్తా మాదిగలకు ఉందని తెలిపారు. నిండు అసెంబ్లీ సాక్షిగా ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి ఇదివరకు ఇచ్చిన నోటిఫికేషన్ లలో వర్గీకరణ అమలు చేస్తానని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఎవరికి తలగి మాట మార్చాడో బహిరంగంగా చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సాక్షిగా మాదిగలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాబోయే రోజుల్లో అసెంబ్లీ కూడా పోకుండా ఆయన ఓడిస్తామని హెచ్చరించారు రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొండి వైఖరికి నిరసనగా మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎలాంటి త్యాగాలకైనా మేము సిద్ధమేనని తెలియజేశారు రాబోయే రోజుల్లో మాదిగల నుండి నిరసన వస్తే ఏ స్థాయిలో ఉంటుందో రేవంత్ రెడ్డికి చూపిస్తామని హెచ్చరించారు.

# బిఐఎస్ క్వాలిటీ కనెక్ట్ యాప్ ద్వారా బృహత్తరమైన అవగహన కార్యక్రమం...

**- క్యాట్కో, కన్స్యూమర్ యాక్టివిస్ట్ లకు వీడియో కాన్ఫరెన్స్**

**- డి.గోపాల్ నారాయణ క్యాట్కో వైస్ ప్రెసిడెంట్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 13(నిజం చెపుతాం)ప్రపంచ వినియోదారుల వారోత్సవ సందర్భంగా బిఐఎస్ వారు ఒక మంచి బృహత్తరమైన కార్యక్రమాన్ని దేశంలో రాష్ట్రాలలో చేపట్టారు. సుమారుగా తెలంగాణ రాష్ట్రంలో 108 బిఐఎస్ స్టాండర్డ్ క్లబ్స్ ను కాలేజీలలో స్కూళ్లలో ఏర్పాటు చేసి, ఒక సైన్స్ లెక్చరర్ ను బాధ్యతగా పెట్టి విద్యార్థులకు మంచి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రమంతా జిల్లాల వారీగా కన్స్యూమర్ యాక్టివేషన్ చైతన్యవంతం చేయడానికి ముందుకు సాగుతుంది. బి ఐ ఎస్ సంస్థ చేపట్టే కార్యక్రమంలో ప్రతి వస్తువు యొక్క ఐ ఎస్ ఐ హాల్ మార్క్ గుర్తులను పరిశీలన చేయడానికి విద్యార్థులకు వినియోగదారులకు చైతన్య చేయడానికి అనేక రకమైనటువంటి షాప్స్ . వారికి లైసెన్స్ తయారుచేసి అవగాహన చేస్తున్నారు ఎగ్జాంపుల్ గా ఒక కాలేజీ విద్యార్థులకు అవగాహన చేయడానికి ఒక ఇండస్ట్రీకి తీసుకెళ్లి ఆ ఇండస్ట్రీలో ముడి సరుకులు ఎక్కడికెళ్ళి వస్తాయి ఎలా తయారు చేయాలి అనే ప్రాక్టికల్ ఎక్స్పోజ్ తో ఈ కార్యక్రమాన్ని ప్రతి జిల్లాలో ప్రవేశపెట్టారు ఎగ్జాంపుల్ వాచ్ ఎలా తయారవుతుంది వెహికల్ టైర్స్ ఎలా తయారవుతున్నాయి దాని యొక్క స్టాండర్డ్ ఏమి ఆ స్టాండర్డ్ ని కనుగొనడానికి మనకు మార్గదర్శనం చేయడానికి అనేక ముందుకు వస్తున్నారు కూడా విద్యార్థులకు ఈ క్లాస్ నుంచి




ఈ అవగాహన కలిగించడానికి కన్స్యూమర్ యాక్టివేషన్ క్వాలిటీ కంట్రోల్ బోర్డుతో.సహకరం పొందుతారు ఒక గోల్డ్ షాప్ కి వెళ్తే అక్కడ ఆల్మార్క్ ఎలా గుర్తించాలని విషయాన్ని తెలియజేయడానికి హాల్ మార్క్ అంటే 24 క్యారెట్ గోల్డ్ ఉ ఒదని మనము ఆల్ మార్క్ గుర్తు ద్వారా దాని నంబర్ను



పరిశీలిస్తే 24 క్యారెట్స్ గోల్డ్ లేకుంటే ఉదాహరణకు ఒక ఐదు కేలస్ గోల్డ్ తక్కుకుంటే దానికి డబల్ గా ఫైన్ వసూలు చేయడానికి ఈ హాల్ మార్క్ సంస్థ ద్వారా బి ఐ ఎస్ సంస్థ ద్వారా ఆ యజమానికి ఫైన్ వేసే అవకాశం ఉంటుంది. అలాగే బిఐఎస్ యాప్ మనము డౌన్లోడ్ చేసుకొని ఇవన్నీ పరిశీలన చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. ప్రతి ఐఏఎస్ ఆల్ మార్క్ పరిశీలించడానికి 10కోడ్, డిజిటల్ డిజిట్స్ నంబర్స్ ఉ ఒటాయి, ఆ నంబర్స్ ని మనము ఈ యాప్ లో పరిశీలన చేసి చూస్తే అది ఎక్స్పైర్ డేటు ఒరిజినల్ అనడానికి గుర్తించడానికి మనం, విద్యార్థులకు అవగాహన కల్పించాలి. బి ఐ ఎస్ సంస్థ ఈ మధ్యలో 13 జిల్లాల్లో తెలంగాణలో ప్రారంభించబడింది అందుట్లో రంగారెడ్డి జిల్లా మహిమ జిల్లాలో ప్రవేశపెట్టారు ఈ జిల్లాలో ప్రతి కాలేజీలో ప్రతి స్కూళ్లలో ఈ అవేర్నెస్ ప్రకారం ఈనెల 20 తారీకు నుంచి ప్రారంభిస్తుంది. డి. గోపాల్ నారాయణ క్యాట్కో వైస్ ప్రెసిడెంట్. డి ఆర్ యు సి సి మెంబర్ హైదరాబాద్.

# హెూలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి

**- మహిళల పట్ల మర్యాదగా ఉండాలి**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 13(నిజం చెపుతాం)మద్యం సేవించి బైకులపై పెద్ద శబ్దాలు చేస్తూ గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు.రంగుల హెూలీ మీ జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటూ జిల్లా ప్రజలకు హెూలీ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ జిల్లా ప్రజలు హెూలీ పండగను సంప్రదాయ పద్ధతుల్లో ప్రకృతిలో లభించే, చర్మానికి, పర్యావరణానికి హాని కలిగించని న్యాచురల్ కలర్స్ ను వినియోగించి,ప్రశాంత వాతావరణంలో,ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..ఇష్టపడని వ్యక్తులు, ప్రదేశాలు మరియు వాహనాలపై రంగులు లేదా రంగు నీటిని విసరడం కఠినంగా నిషేధించబడింది జిల్లా ప్రజలు,యువత మద్యం సేవించి వాహనాలను నడపడం, బహిరంగ ప్రదేశాలపై, ఇష్టం లేని వ్యక్తులపై, వాహనాలపై రంగులు, రంగు నీళ్లు చల్లకూడం వంటివి చేయకూడదు అన్నారు. బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టరిత్య చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ గారు హెచ్చరించారు. హెూలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు పిల్లల కార్యకలాపాలను తరుచూ గమనిస్తూ వారికి సరైన మార్గాలను నిర్దేశించాలన్నారు. యువత వాహనాలు నడిపే క్రమంలో అతివేగం, రేష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, లాంటివి మానుకోవాలని సూచించారు. హెూలీ పండగ సందర్భంగా 14-03-2025 నాడు 6:00 గంటల నుండి 12 గంటల వరకు హెూలీ పండుగ జరుపుకోవాలని ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు.ఏదైనా అత్యవసర పరిస్థితిలో 100 డయల్ చేయాలని సూచించారు. ఈ హెూలీ మీ జీవితాలలో రంగులు నింపాలని కోరుకుంటూ వనపర్తి జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు, సిబ్బందికి జిల్లా ఎస్పీ హెూలీ పండగ శుభాకాంశాలు తెలియజేశారు.



## పెద్దాపూర్ లో ఘనంగా స్వ పరిపాలన దినోత్సవం



వెల్దండ మార్చ్ 13 (నిజం చెప్పుతాం) వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామంలో గురువారం రామన్ కాన్వెంట్ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వ పరిపాలనలో విద్యాశాఖ మంత్రులు జి ప్రమోద్, కలెక్టర్ గా శ్రీ హర్షిని, అదనపు కలెక్టర్ గా కే హారిక, డీఈవోగా శ్రీజిత డిఈఓ గా శివానంద యోగి, ఎంఈఓ గా లక్ష్మీ ప్రియ, ప్రధానోపాధ్యాయులు గా శివ సత్యం, ఎంపీడీవో గా కృష్ణ మనోహర్ పాఠశాలలో విధులు నిర్వహించారు. అనంతరం సంస్కృతి, నృత్యాలు, నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ గజ్జి రామస్వామి గౌడ్, ఉపాధ్యాయులు లచ్చిరాం, పరశు రాములు, సోమారెడ్డి, స్వప్న, రాణి, జ్యోతి, కవిత, సుస్మిత, సునీత, మనిషా, కవిత, రాధిక, రేష్మ, శశికళ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వ్యాధులను నిర్మూలించేందుకు వైద్య అధికారులను చర్యలు తీసుకోవాలి...

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 13(నిజం చెపుతాం)క్షయ వ్యాధి, మధుమేహం, వేసవి కాలంలో వచ్చే వడదెబ్బలను అరికట్టేందుకు వైద్య శాఖ ద్వారా చేపడుతున్న చర్యల పై గురువారం కలెక్టర్ ఛాంబర్ లో సమీక్ష నిర్వహించారు.మిషన్ మధుమేహ ద్వారా జిల్లాలోని 40 సంవత్సరాల వయస్సు పైబడిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి మధుమేహం వ్యాధిని ముందుగానే గుర్తించి వ్యాధి నివారణకు అవగాహన, మందులు ఇవ్వడం జరుగుతుంది. జిల్లాలో 40 సంవత్సరాల వయస్సు పైబడిన ప్రతి ఒక్కరికీ నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు ఇప్పటి వరకు దాదాపు 70 శాతం పూర్తి అయ్యిందని మిగిలినవి మార్చి 25 లోపు పూర్తి చేయాలని వైద్య అధికారులను ఆదేశించారు.జిల్లాలో మధుమేహం బారిన పడకుండా ఉండటానికి, వచ్చినవారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లలో మార్పులు, వ్యాయామం పై క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే కాకుండా గోడపత్రికలు చేయించి ప్రచారం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అనుమానిత లక్షణాలు ఉన్న క్షయవ్యాధిగ్రస్తులను గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించే ప్రక్రియ వందశాతం పూర్తి చేయాలని ఏ ఒక్క అనుమానితున్ని వదిలిపెట్టవద్దని కలక్టర్ ఆదేశించారు. దాదాపు 99 శాతం ప్రక్రియ పూర్తి అయ్యిందని మిగిలిన ఒక్క శాతం సైతం త్వరలో పూర్తి చేస్తామని ప్రోగ్రాం ఆఫీసర్ డా. సాయినాథ్ రెడ్డి తెలిపారు. క్షయవ్యాధి నిర్ధారణకు గల్లా పరీక్షతో పాటు ఎక్సరే తీసి క్షయవ్యాధి నిర్ధారణ పకడ్బందీగా చేయాలని సూచించారు.వేసవి కాలంలో వడదెబ్బ బారిన పడకుండా అవగాహనతో పాటు అవసరమైన మందులు అన్ని ప్రాథమిక కేంద్రాల్లో సిద్ధంగా ఉంచుకోవాలని కలక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా ఉపాధిహామీ లో పనిచేసే వారికి ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు. ఎవరైనా వడదెబ్బకు గురి అయితే సెలైన్, అవసరమైన మందులు ఇచ్చి పూర్తిస్థాయి వైద్యం అందించే విధంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వడదెబ్బ బారిన పడకుండా తగిన సలహాలు సూచనలు ప్రచారం చేయాలని సూచించారు.జిల్లా వైద్య అధికారి డా. శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డా. సాయినాథ్ రెడ్డి, డా. రామచంద్ర రావు. డా. పరిమళ, బాసిత్ తదితరులు పాల్గొన్నారు.

## దాసోజు శ్రావణ్ ఎమ్మెల్సీ ఎంపిక పట్ల హర్షం.. కుప్పల నిరంజన్ కుమార్



చర్ల మార్చి 13 (నిజం న్యూస్ ) తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యుల కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున బీసీ ముద్దుబిడ్డ డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్ కు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించ డంపట్ల మండల టిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కుప్పల నిరంజన్ హర్షం వ్యక్తం చేశారు. బీసీ ముద్దు బిడ్డ ను ఎమ్మెల్సీగా శాసనమండలిలో అడుగుపెట్టనిచ్చిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు మండల బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు కుప్పల నిరంజన్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. బీసీల పట్ల మరోసారి తన ప్రేమను చూపించుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ అని అన్నారు...

# కాంగ్రెస్ బిఆర్ఎస్ లను వీడండి... బి ఎస్పి పార్టీలో చేరండి.. కొండా పిలుపు



చర్ల మార్చి 13 (నిజం న్యూస్ ) గోదావరి పరివాహక ప్రాంతంలోని ప్రజల సమస్యల పరిష్కారం కొరకు కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలన్ని వీడి.బి ఎస్పి. లో చేరాలని భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ పిలుపునిచ్చారు చర్ల మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయంలో బీఎస్పీ మండల కమిటీ సమావేశం గురువారం పార్టీ చర్ల మండల ఇన్చార్జి సామల ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కొండా చరణ్ మాట్లాడుతూ చర్ల మండల గోదావరి పరివాహక ప్రాంత సమస్యలు పరిష్కారం కావాలంటే అప్రాంతంలోనీ ప్రజలు బీఎస్పీ పార్టీకి అధికారం ఇవ్వాలనీ అన్నారు. కరకట్ట కట్టి కోరేగడ్డ భూములు ముంచి ఆ భూమిపై ఆధారపడుతున్న రైతు కూలీలని నాశనం చేయాలని కుట్రలు చేసింది బిఆఎస్. ప్రభుత్వమేనని విమర్శించారు. కోరేగడ్డ నిర్వాసితుల కోసం కాకుండా కేవలం పట్టా భూముల నిర్వాసితులకు మాత్రమే న్యాయం జరగాలని కాంగ్రెస్ పోరాడిందని కోరేగడ్డ నిర్వాసితుల గురించి కాంగ్రెస్ పార్టీ నాడు ఏ మాత్రం పట్టించుకోలేదని దుయ్యబట్టారు. వరద బాధితులకు ఇళ్ల స్థలాల ఇవ్వకుండా ఆ పోరాటాన్ని నిర్బంధించింది ఆ ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్న నాయకులను నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం తప్పుడు కేసులు పెట్టించి అరెస్టులు చేయించారని అన్నారు. వరద బాధితుల పోరాటానికి నాడు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అధికారంలో ఉండగా ఎందుకు వరద బాధితులకు ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వడం లేదనీ ప్రశ్నించారుఇన్నేళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గానీ బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ ఎందుకు ఈత వాగు వంతెన పై హై లెవెల్ బ్రిడ్జి కట్టడం లేదనీ మండిపడ్డారు. దండుపేట నుండి సికత్తిగూడెం వరకు వున్న రోడ్డు నాశనం చేసి మళ్ళీ పునర్నిర్మాణం చేపట్టకుండా కాలయాపన చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని అన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఈ రోడ్డుని త్వరితగతిన వేయడం లేదనీ ప్రజా సమస్యల పరిష్కారం చేయని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు ఎందుకు నాయకత్వం వహించాలో, ఎందుకు ఆ పార్టీలలో ఉండాలో ఆలోచించండి గోదావరి ప్రభావిత ప్రాంత ప్రజలు ఆలోచించాలని పిలుపునిచ్చారు.గోదావరి పరివాహక ప్రాంతం మన పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేని రాజకీయ కుట్రలను తిప్పికొట్టాలని ప్రజా సమస్యలను పరిష్కరించలేని కాంగ్రెస్ బిఆర్ఎస్ లను రానున్న స్థానిక ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించండనీ గోదావరి బెల్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలను వీడి ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఎస్పీ పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. బిఎస్పి కి అధికారమిస్తే గోదావరి పరివాహక ప్రాంతంలోని అన్ని సమస్యలు పరిష్కరిస్తామని నీతి నిజాయితీగా నిబద్ధతగా ప్రజలకు సేవ చేస్తాంమని అన్నారు. ఈ సమావేశంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి చల్లగుండ్ల సతీష్ చౌదరి, పార్టీ మండల అధ్యక్షులు కొండా కౌశిక్ , పార్టీ మండల ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు పార్టీ మండల కోశాధికారి పంబి కుమారి తదితరులు పాల్గొన్నారు.

## దాసోజు శ్రావణ్ ఎమ్మెల్సీ ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసిన ఆకోజు సునీల్ కుమార్...



భద్రాచలం మార్చి 13 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యుల కోటాలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున బీసీ ముద్దుబిడ్డ డాక్టర్ దాసోజు శ్రావణ్ కుమార్ ను బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించి బీసీ ముద్దు బిడ్డ ను ఎమ్మెల్సీగా శాసనమండలిలో అడుగుపెట్టనిచ్చిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు టిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కి భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునిల్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.బీసీల పట్ల మరోసారి తన ప్రేమను చూపించుకున్న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కెసిఆర్ అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం కల్పించాల్సిందే అని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

# ఏజెన్సీలో డాక్టర్ గీతా పావని వైద్య సేవలు అభినందనీయం

### - కిడ్నీ డే సందర్భంగా కిడ్నీ వైద్య నిపుణురాలిని అభినందించిన ఐద్వా



భద్రాచలం మార్చి 13 (నిజం చెపుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో మహిళ కిడ్నీ వైద్యురాలు ఉండటం ఎంతో అవసరం అని గుర్తించి ఇతర ప్రాంతాలలో మంచి అవకాశాలు ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో భద్రాచలం పట్టణంలో సూర్య ఆసుపత్రిని నెలకొల్పి ఈ ప్రాంత ప్రజలకు కిడ్నీ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ గీత పావని అభినందినియురాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు డి సీతాలక్ష్మి సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి అన్నారు. గురువారం ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సూర్య హాస్పిటల్స్ కిడ్నీ వైద్య నిపుణురాలు డాక్టర్ గీత పావని శాలువా తో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సీత లక్ష్మి లీలావతి లు మాట్లాడుతూ ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో సూర్య ఆస్పత్రిని నెలకొల్పటమే కాక డయాలసిస్ సెంటర్ ను కూడా అందుబాటులో తీసుకురావడం అభినందనీయమని అన్నారు. చిన్న వయసులోనే వైద్య వృత్తిలో రాణిస్తున్న గీత పావని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఏజెన్సీలో అనునిత్యం కిడ్నీ సంబంధిత వ్యాధులు వ్యాధులతో బాధపడుతూ హైదరాబాద్ ఖమ్మం విజయవాడ వంటి సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నుండి ఇక్కడే అన్ని రకాల కిడ్నీ వైద్య సేవలు అందడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు జి జీవనజ్యోతి వై పూర్ణిమ నాగలక్ష్మి కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినమాజీ మంత్రి వనమా





భద్రాచలం మార్చి 13( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఎమ్మెల్సీ కవిత,జన్మదినం సందర్భంగా కొత్తగూడెం పట్టణంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి, కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు,ఈ సందర్భంగా మాజీ మంత్రి వనమా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించి, బతుకమ్మ పండుగను రాష్ట్రం నలుమూలల వ్యాప్తింపచేసిన ఉక్కు మహిళ ఎమ్మెల్సీ కవిత అని, ఎన్ని అక్రమ కేసులు పెట్టిన వాటిని ఎదుర్కొంటూ ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్సీ కవిత కి మరోసారి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి వనమా,ఈ యొక్కకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేందర్,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, మాజీ ఎంపీపీ బుఖ్య సోనా, మాజీ కౌన్సిలర్ రుక్మెందర్ బండారి, అంబుల వేణు, వేముల ప్రసాద్, మాజీ ఉర్దూగర్ కమిటీ చైర్మన్ అన్వర్ పాషా, టీబీజీకే నాయకకులు కాపు కృష్ణ, కూసాని వీరభద్రం, మాజీ కోఆప్షన్ సభ్యులు దుడల బుచ్చయ్య, ఆరిఫ్ ఖాన్, మాజీ సర్పంచ్ మోతి, మాజీ ఉపసర్పంచ్ దుర్గేష్, మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ (సంపు ), పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాజు గౌడ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు హుస్సేన్, నవతన్, పూల రవీందర్, బాచి, నిజాం, వినోద్, కరాటే శ్రీనివాస్, అచ్చ నరేందర్, నరకట్ల శేఖర్, పెయింటర్ రాజేష్, సురేందర్, ఆవునూరు చంద్రయ్య, నాగమణి, మునిలా, శివ, జయరాం, పెల్లి కుమార్, జానీ, శ్యాంసుందర్, దూడల కిరణ్, తుమ్మ వెంకటేశ్వర్లు, శివ, రాజు, నాగబాబు, రామకోటి, భువనగిరి శ్రీకాంత్, మహేష్, కొయ్యడ శీను, బంధుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్ మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జానపద కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలుగా పూజారి జ్యోతి ఎన్నిక



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మార్చి 13 (నిజం చెపుతాం)బీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ ం ణ ం గ ా ా ం ం మండలం:తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో పూజారి జ్యోతిని జిల్లా ఉపాధ్యక్షురాలు గా ఎన్నుకున్నారు. జిల్లా లోని ప్రకృతి కేంద్రంలో నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలోకి తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచు లింగయ్య, జిల్లా ఇన్చార్జి రాయబారపు రవిబాబు పాల్గొని, జిల్లా అధ్యక్షులుగా షకీల్ భాష, జిల్లా ప్రధాన కార్యదర్శిగా జానకి రామ్, జిల్లా కోశాధికారిగా కాసిం, జిల్లా ఉపాధ్యక్షురాలుగా పూజారి జ్యోతిని నియమించినట్లు వారు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ జిల్లాలో కళాకారులు ఐక్యత లేకపోవడంతో ఎన్నో ఉపాధి కల్పన మార్గాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచు లింగయ్య మాట్లాడుతూ అడగంటి పోతున్న జానపద కళలను, కళారూపాలను ఒకే వేదికపై తెచ్చి, వాటికి పూర్వ కల్పించాలని లక్ష్యంతో ఈ సంఘం పని చేస్తుందని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో జానపద కళాకారులు, ప్లే బ్యాక్ సింగర్స్, సింగర్స్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తును మలిచే 'రాజీవ్ యువ వికాసం'..

### యువత సద్వినియోగం చేసుకోవాలని కోరిన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్



మార్చి 13 నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధివైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగిలాల్ నాయక్ మాట్లాడుతూ రూ 6,000 కోట్ల రపాయల భారీ బడ్జెట్తో రూపుదిద్దుకుందిమార్చి15 నుంచి ఏప్రిల్ 5వరకు దరఖాస్తుల స్వీకరణఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలన,లబ్ధిదారుల ఎంపికజూన్ 2న మంజూరు పత్రాల పంపిణీ ఒక్కోలబ్ధిదారుడికి అత్యధికంగా రూ3 లక్షల రూపాయల ఆర్థిక సాయం 5 లక్షలమంది బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ యువతకు ప్రయోజనంఈ పథకం ద్వారా అర్హత కలిగిన నిరుద్యోగ యువత వ్యాపారం,స్వయం ఉపాధి రంగాల్లో ముందడుగు వేయగలుగుతారు సొంతంగా బిజినెస్ ప్రారంభించాలని కలలు కనేవారికి ఇది భరోసా కల్పించే అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు ఉన్నారు.

# ఎంసిహెచ్ కాలనీలో పర్యటించిన అంబర్ పేట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్పేట్: మార్చ్13( నిజం చెబుతాం)ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి స్థానికంగా ఉన్నటువంటి సమస్యలను పరిశీలించి, సంబంధిత అధికారులను సిబ్బందిని పిలిపించి రోడ్ ప్యాచ్ వర్క్ పనులు వెంటనే పూర్తి చేయాలని, స్వచ్ఛమైన మంచినీటిని కాలనీ ప్రజలకు అందించాలని,ఇంటింటికి తిరుగుతూ మంచినీటిని పరిశీలించడం జరిగింది, అలాగే రాత్రి సమయంలో విద్యుత్ దీపాలు వెలగడం లేదని ఫిర్యాదులు రావడంతో సంబంధిత సిబ్బందిని పిలిపించి వెలగని విద్యుత్ దీపాలని వెంటనే బాగు చేయాలని ఆదేశించడం జరిగిందిఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది వర్క్ ఇన్స్పెక్టర్లు రమేష్,దుర్గ, విద్యుత్ సిబ్బంది సాయి, స్థానిక బస్తి ప్రజలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రంగు సతీష్ గౌడ్,యూసుఫ్ బాబా,రహీం,జాంగిర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అప్పారెడ్డిపల్లిలో చిన్న రథోత్సవం



మాడ్గుల మార్చి 13(నిజం చెప్పుతాం): మాడ్గుల మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం తెల్లవారు జామున స్వామి వారి ఉత్సాహ విగ్రహాలతో పూలతో అలంకరించిన చిన్న రథోత్సవం కనుల పండుగగా జరిగింది. చిన్న రథోత్సవం ఊరేగింపు కార్యక్రమాన్ని గ్రామానికి చెందిన యువసేన యూత్ ఆధ్వర్యంలో డీజే, కళాకారుల వినూత్న ప్రదర్శనల మధ్య స్వామి వారి తేరు ముందర శంకరుడు, ఆంజనేయ స్వామి, ఉగ్ర నరసింహుడు తదితర శకటాలతో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్న రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం పట్ల యువసేన యూత్ సభ్యులను శ్రీ సుదర్శన కృష్ణ ఫౌండేషన్, ఆలయ కమిటీ చైర్మన్ గౌరవరం వెంకటరెడ్డి,తాజా మాజీ ఎంపీపీ గౌరవరం పద్మా రెడ్డిలు అభినందించారు. యువసేన యూత్ సభ్యులు తాజా మాజీ ఉపసర్పంచ్ ఉడుతల యాదయ్య గౌడ్, ఉడుతల జగన్ గౌడ్, ఎలిమినేటి వెంకటయ్యగౌడ్, తాజా మాజీ వార్డు సభ్యులు పందుల మహేష్ గౌడ్ లతోపాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.హా

# మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా కిషన్ సింగ్ నాయక్

**- అభినందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...**



మాడ్గుల మార్చి13 (నిజం చెపుతాం):మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షునిగా పలుగుతాండ కు చెందిన కిషన్ సింగ్ నాయక్ ఇటీవల నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్య, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు లింగం నాయక్ గురువారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నూతన ఎస్ టి సెల్ అధ్యక్షున్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభినందించరు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కిషన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆమనగంటి రాంరెడ్డి,నాయకులు బాలు నాయక్, జంగమయ్య, రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# “తెలంగాణ బతుకమ్మ, రుద్రమదేవి కవితాక్క పుట్టినరోజు ఘనంగా జరుపుకున్నారు.






శేరిలింగంపల్లి, మార్చ్ 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – తెలంగాణ అసెంబ్లీ మెంబర్ మరియు తెలంగాణ బతుకమ్మ, రుద్రమదేవి గా ప్రపంచానికి తెలంగాణ అమ్మాయిల గొప్పదనాన్ని చాటిన కల్వకుంట్ల కవితాక్క పుట్టినరోజు సందర్భంగా, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ ఎక్స్–వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా, కవితాక్క ఇంట్లో కేక్ కట్టింగ్ చేసి, ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు. కవితాక్క కి మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

# వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలపొద్దు

**- బిజెపి ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి**

**- టీఏజిఎస్ ఆధ్వర్యంలో డీకే అరుణ దిష్టిబొమ్మ దగ్ధం**

**- ఖబర్దార్ డీకే అరుణ**

**- ఆదివాసీలకు నష్టం చేస్తామంటే చూస్తూ ఊరుకునేది లేదు**

**- టిఏజిఎస్ జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య**

భద్రాచలం మార్చి 13 (నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం పాల కేంద్రంలోపార్లమెంట్ సమావేశంలో ఎంపీ డి.కే అరుణ మాట్లాడుతూ బోయ వాల్మీకిలను తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ జాబితాలోకి కలపాలని మాట్లాడడం జరిగిందని,దీనికి నిరసనగా తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో భద్రాచలం పాల కేంద్రం నందు నిరసన తెలిపి ఎంపీ డి.కే అరుణ దిష్టి బొమ్మ దగ్ధం చేసారు. అనంతరం పట్టణ అధ్యక్షులు సోయం జోగారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో కలపాలని బిజెపి ఎంపీ డీకే అరుణ పార్లమెంట్ సమావేశాల్లో మాట్లాడిన మాటలు వెనుకు తీసుకోవాలని లేదంటే తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆదివాసీల అందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఖబర్దార్ డీకే అరుణ అని హెచ్చరిక చేశారు, ఇప్పటికే ఉన్న ఆదివాసీల హక్కులు ఉన్నా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి ఉద్యోగ ఉపాధి ఇవ్వక అనేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు అట్లాంటిది మళ్లీ ఓ కొత్త కులాలను వాల్మీకి బోయాలను ఎస్టీ జాబితాలో కలిపితే భవిష్యత్తు బిజెపి పార్టీకి ఆ ప్రజాప్రతినిధులకు మనుగడ ఉండదని హెచ్చరించారు, ఎటువంటి తెగ సాంప్రదాయం లేని వారిని కలపడం సరికాదని మేము గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో చేలప కమిషన్ ఏర్పాటు చేసిన అప్పుడు కూడా భద్రాచలం ఐటిడిఎ పరిధిలో ఏర్పాటుచేసిన మీటింగ్ లో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం కలపొద్దని చెల్లప్ప కమిషన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఆనాడు ఆయన మాట్లాడుతూ వాల్మీకి బోయాలను మీ తెగ సాంప్రదాయం ఏంటి అని అడిగినప్పుడు వాళ్లు చెప్పలేని పరిస్థితి వారు మాట్లాడుతూ మాకు ఎటువంటి తెగ సాంస్కృతి సాంప్రదాయాలు లేవని మేము అడవికి వెళ్లి వేటాడి అమ్ముకోవడమే మా సంప్రదాయం తెగ గోత్రాలు లాంటివి ఏమీ లేవు అని చెప్పడం జరిగింది చెల్లప్ప కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ ఎస్టి తెగ అంటేనే సంస్కృతి సాంప్రదాయాలు పండగలు కట్టుబాటులు ఉంటాయి అని మీ వాల్మీకి బోయలకు ఎటువంటి సంస్కృతి సాంప్రదాయాలు ఆచారాలు లేకుంటే మీరు ఎట్లా ఎస్టీ తెగకు చెందుతారని ఆనాడు ఆయన చెప్పారు అట్లాంటిది మళ్లీ ఎంపీ డీకే అరుణ పార్లమెంట్ సమావేశంలో మాట్లాడడం ఆదివాసీలకు తీవ్ర ద్రోహం చేసినట్టేనని విమర్శించారు, ఆదివాసీలందరూ ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని ప్రతి గ్రామంలో డీకే అరుణ దిష్టిబొమ్మలను తగలబెట్టాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాచలం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీను, తుష్టి సుబ్బారావు, కుంజా విజయ, రవ్వ సారిక, మడకం జోగారావు, కొర్స రవి,కె. చంద్ర ప్రసాద్, కోడి నాగేంద్ర, ఎస్ దేవరాజ్, మనోజ్ కుమార్, నందకిషోర్, జి. పండు తదితరులు పాల్గొన్నారు.



# బాలల హక్కులపై డ్వాక్రా గ్రూపు మహిళలకు అవగాహన సదస్సు

**- బాలల్ని భావి భారత పౌరులుగా తీర్చిదిత్య ప్రధాన బాధ్యత తల్లులదే**

**- సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మార్చి 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం: ముత్యాలమ్మ నగర్ గ్రామపంచాయతీలో మహిళా డ్వాక్రా గ్రూప్ సమావేశంలో బాలల్ని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ప్రధాన బాధ్యత తలులదేనని సామాజిక కార్యకర్త నాగుల జ్యోతి అన్నారు .బాలల హక్కులపై ఎన్జీవో సంస్థ యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ యాక్సెస్ టు జస్టిస్ (ఏఐడి) ఆధ్వర్యంలో గురువారం నాడు మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్ గ్రామ పంచాయతీలోని మహిళల డ్వాక్రా గ్రూప్ సమావేశంలో మణుగూరు మండల సి ఎం ఎస్ గా పనిచేస్తున్న నాగుల జ్యోతి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో తల్లులుగా పిల్లల్ని ఎలా పెంచాలి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి సమాజంలో జరుగుతున్న




మంచి చెడుల గురించి అలాగే చిన్నతనంలో పెళ్లి చేస్తే వాటి వల్ల ఎదురయ్యే ఇబ్బందులు నష్టాలు గురించి మాట్లాడారు. బాలలు బాధ్యతగల రేపటి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తల్లుదనని ఆమె తెలిపారు. వివాహం చేయాలంటే చట్టం ప్రకారం ఆడపిల్లలకు 18 సంవత్సరాలు మగ పిల్లలకు 21



సంవత్సరాలు నిండాలని బాల్య వివాహాలు నేరమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి కె విజయలక్ష్మి, వెలుగు సిసి లక్ష్మి, అంగన్వాడీ టీచర్ పి విజయ్ కుమారి, వివో కనకదుర్గ, బుక్ కీపర్ ఎస్.కె నఫీజా డ్వాక్రా గ్రూపు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల దోపిడి నియంత్రించండి బోర్డు అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలి

శేరిలింగంపల్లి, మార్చ్ 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఈరోజు అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో అక్రమంగా నడిపిస్తున్న పాఠశాలలపై చర్య తీసుకోవాలని ఫీజుల దోపిడీ నియంత్రించాలని శేర్లింగంపల్లి ఎంఈఓ వెంకయ్య నాయక్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. శేర్లింగంపల్లి మండల పరిధిలో కార్పొరేటు పాఠశాలలు పుట్టగొడుగుల వేలుస్తున్నా కనీసం 10 పాఠశాలల్లో ఒక్కదానికి కూడా అనుమతులు ఉంటాయో లేదో తల్లిదండ్రులు తేల్చుకోలేని పరిస్థితి నెలకొన్నది కేవలం ఒక పాఠశాలకు పర్మిషన్ ఉంటే అనేక బ్రాంచ్లు పెట్టి విపరీతమైన ఫీజులతో తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నారు పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల వీరు మోపే ఫీజుల వలన కుటుంబాల ఆర్థిక స్థితిగతులు చిన్నాభిన్నమవుతున్నాయి ప్రభుత్వం ప్రత్యామ్నాయం చూపట్టలేక ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు లేక దిక్కుతోచని పరిస్థితులలో తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలపై మొగ్గు చూపుతున్నారు ఇదే అదునుగా భావించిన ప్రైవేటు కార్పొరేట్ స్కూల్ తల్లిదండ్రుల సంవత్సర ఆదాయానికి మించి పాఠశాలలు ఫీజులు ఉంటున్నాయి అంతేకాకుండా అడ్మిషన్ చేసుకునే సందర్భంలో అడ్మిషన్ ఫీజు పేరుతో 10,000 నుండి 50 వేల వరకు అదనంగా అక్రమంగా తల్లిదండ్రుల దగ్గర దోచుకుంటున్నారు అంతేకాకుండా ఒక సాధారణ ప్రైవేటు పాఠశాలలో ఒక నర్సరీ విద్యార్థి ఫీజు 45000 గా ప్రారంభమైతే స్కూల్ డ్రెస్సు బుక్స్ మరియు బస్సు ఫీజు తో కలిపి 85 వేల రూపాయలు అవుతుంది కొంచెం ఆట స్థలం ఉండి మంచి వాతావరణం ఉన్న స్కూళ్లలో నర్సరీ పిల్లవాడి ఫీజు 1,55000 బస్సు ఫీజు మరియు యూనిఫామ్ బుక్స్ 2 లక్షల రూపాయలు కేనరీ లాంటి స్కూల్లో మూడు సంవత్సరాల విద్యార్థికి వసూలు చేస్తున్నాయి విద్యా హక్కు చట్టాన్ని ఏ ఒక్క స్కూల్ కూడా అమలుపరచడం లేదు విద్య లాభ పేక్ష లేని రంగం అయినప్పటికీ పాఠశాల యాజమాన్యాలు సంవత్సరానికి 40% నుండి 50% లాభాలు దండుకుంటున్నాయి అయిన ఇంకా ఏదో వెలితి కనీసం సంవత్సరానికి ఒక్కసారి నిర్వహించే అన్యువ డే కి అదనంగా విద్యార్థుల దగ్గర వసూలు చేస్తున్నారు. ఎక్కడైనా క్రీడలు జరుగుతే దానికి పిల్లలు ఆడేది వారి పాఠశాల పేరుతో అయిన అదనంగా దానికి కూడా విద్యార్థుల దగ్గర వసూలు చేస్తారు ఇట్లా చెప్పుకుంటూ పోతే ప్రతి దాంట్లో లాభాలు తప్ప విద్యార్థులు భవిష్యత్తు గురించి ఏ మాత్రం ఆలోచించవు ఈ కార్పొరేట్ బడులు. ఈ విధంగా దోపిడీ చేస్తున్న పాఠశాలపై చర్య తీసుకుని అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలను రద్దు చేయాలని అనుమతులు ఉండి ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి ఫీజులు దోపిడీ చేస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని తమరికి విజ్ఞప్తి చేయడం జరిగింది. పర్మిషన్ లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలల చిట్టాని ఎంఈఓ కి సమర్పించాము వాటి పై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మధ్య తరగతి తల్లిదండ్రుల భరోసానివ్వాలని తమరికి వేడుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ శ్రీకాంత్ పాలుగోన్నారు.




Study !! Struggle !! Success !!
ALL INDIA FEDERATION OF DEMOCRATIC STUDENTS (AIFDS)
TELANGANA STATE COMMITTEE
PALLE MURALI, State President
GADDAM NAGARJUNA, State General Secretary
Date:........

# బిజెపి పార్టీ కి గురుజాల అరవింద్ కు సంబంధం లేదు...

**- బిజెపి పార్టీ గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమా మహేందర్...**



గండిపేట్, మార్చి 13 (నిజం చెపుతాం): బిజెపి మాజీ కార్యకర్త గురుజాల అరవిందుకు బిజెపి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఆ పార్టీ గోల్కొండ జిల్లా అధ్యక్షుడు ఉమా మహేందర్ తెలిపారు. లంగర్ హౌస్ లోని డివిజన్ అధ్యక్షుడు డి. శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాజీ కార్యకర్త గురజాల అరవిందు చేసిన ఘటనకు బిజెపి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. గత రెండు మూడు సంవత్సరాలుగా పార్టీకి దూరంగా ఉంటున్నాడని తెలిపారు. పార్టీ కార్యకర్త రజిత్ కుమార్ చెల్లెలకు జరిగిన సంఘటన చాలా బాధాకరమైన విషయం అని చెప్పారు. రజత్ కుమార్ కుటుంబానికి తామంతా సపోర్టుగా ఉంటామని తెలిపారు. కొంతమంది రాజకీయ పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నారని దానిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. మాజీ కార్పొరేటర్ ఉదయ్ కుమార్, హైదరాబాద్ పార్లమెంటు కన్వీనర్ అల్వాల ఇంద్రసేనారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి, పూర్ణచందర్రావు, ప్రకాష్ రెడ్డి, అర్పన్ కుమార్, సరళ, భాస్కర్, నితీష్, రాజేష్, శకుంతల తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా గురుజాల అరవింద్ చేసిన సంఘటనకు బిజెపి పార్టీకి ఎలాంటి సంబంధం లేదని బిజెపి గోల్కొండ డివిజన్ అధ్యక్షుడు గంపల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అన్నచిత వాక్యాలు తగదు...

**రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్..**



మాడ్గుల మార్చి13 (నిజం చెపుతాం): తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుచేటని రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు స్పీకర్ గడ్డం ప్రసాద్ పై ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడిన తీరు ఆయన దురంకారానికి నిదర్శనమని అన్నారు. ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడిన మాటలు వెనుకకు తీసుకొని దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కు తక్షణమే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 65 మంది కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను ఆయా నియోజవర్గాల ప్రజలు గెలిపించి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు మింగుడు పడక అధికారం కోల్పోయిన భ్రమలో తన ఇష్టానుసారంగా ప్రవర్తించడం వల్ల రాబోయే కాలంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని రాష్ట్రంలో బొంద పెట్టడం ఖాయమని పేర్కొన్నారు.స్పీకర్ పై అనుచిత వాక్యాలు చేసిన ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డిని అసెంబ్లీ నుండి బహిష్కరించి ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని రేవంత్ మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్ అన్నారు.

# ప్రజలందరికీ హోలీ పండగ శుభాకాంక్షలు.

**- నేరేడుచర్ల ఎస్సై రవీంద్ర నాయక్**



నేరేడుచర్ల మార్చి,14( నిజం చెపుతాం న్యూస్): ఉత్సాహంగాహోలీ పండుగ జరుపుకోవాలని నేరేడుచర్ల ఎస్సై రవీందర్ నాయక్ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దని, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఆయన తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలని, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దని కోరారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లోద్దని సూచించారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు .

# ఎస్సీ వర్గీకరణ వచ్చేంతవరకు అన్ని రకాల ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని నిరసన వ్యక్తం



కోదాడ, మార్చి 13(నిజం చెపుతాం) కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష వ్యక్తం చేస్తూ ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు ((గ్రూప్1),( గ్రూప్ 2),((గ్రూప్ 3) అన్ని రకాల ఉద్యోగాల నియామక ఫలితాలను నిలువుదల చేయాలని డిమాండ్ వ్యక్తం చేస్తూ నిరసన దీక్ష కార్యక్రమాన్ని మందకృష్ణ మాదిగ ఆయన నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ ఎస్సీలు ఎంతో అభివృద్ధి చెందాలని చట్ట సభలో తగిన రిజర్వేషన్ కల్పించి న్యాయమైన పోరాటానికి సంఘీభావం తెలపాలని నిరసన వ్యక్తం చేస్తూ డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణను ఉద్దేశించి బిజెపి పార్టీ కోదాడ పట్టణ సీనియర్ నాయకులు జల్లా జనార్దన్ రావు, బిజెపి పార్టీ జిల్లా ఎస్సీ సెల్ సీనియర్ నాయకులు వంగాల పిచ్చయ్య సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్ పి రాష్ట్ర నాయకులు ఏపూరి రాజు, రాము,సూర్యాపేట జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి సత్యరాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వెంకటరావు, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు యూసుఫ్,అనంతగిరి మండల అధ్యక్షులు కె.సురేష్ ఎమ్మార్పీస్ నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు స్కేలు పెన్నులు పంపిణీ

తుంగతుర్తి మార్చి 13 నిజం చెపుతాం తుంగతుర్తి వాస్తవ్యులు కుమారి మాచర్ల మహాలక్ష్మి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసునూరి యందు పదవ తరగతి విద్యార్థులకు స్కేలు రెండు పెన్నులు పెన్సిల్ ఏరేజర్ శార్పనర్ మొదలగు పరికరాలను అందించారు ఈ కార్యక్రమంలో వారి తల్లిదండ్రులు మాచర్ల అనిల్ -అంజలి దంపతులు మరియు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎర్ర హరికిషన్ ఉపాధ్యాయులు సైదులు శివకుమార్ విజయలక్ష్మి రాజు శోభ రాణి కలమ్మ వెంకన్న శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ఎమ్మెల్సీగా ధ్రువీకరణ పత్రాలు అందుకున్న అద్దంకి దయాకర్



తుంగతుర్తి మార్చి 13 నిజం చెపుతాం ఎమ్మెల్సీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సంధర్భంగా అసెంబ్లీ ఆవరణంలో అసెంబ్లీ ఎన్నికల అధికారి చేతుల మీదుగా ధృవీకరణ పత్రాలు అందుకుంటున్న ఎమ్మెల్సీ డా.అద్దంకి దయాకర్ కార్యక్రమం లో ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క అసెంబ్లీ సభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మరియు ఎన్నికైన ఎమ్మెల్సీలు అధికారులు పాల్గొన్నారు

# 95 సంవత్సరాల వయస్సు... పింఛన్ రాకపోయే?

**- ముగ్గురు కుమారులు మృతి, బిడ్డ వద్ద జీవనం.**
**- 95 సంవత్సరాలు ఉన్న అధికారులు పింఛన్ ఇవ్వకపాయే**
**- జిల్లా కలెక్టర్ స్పందించాలని కుటుంబ సభ్యుల ఆవేదన**



తుంగతుర్తి మార్చి 13 నిజం చెపుతాంప్రభుత్వాలు మారుతున్న ,అధికారులు వస్తూ ఉన్న ప్రజాప్రతినిధులు మారుతున్న నా తలరాత మాత్రం మారలేదని ప్రభుత్వ అధికారులు పింఛను మాత్రం ఇస్తలేరని సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామానికి చెందిన 95 సంవత్సరాల వయసు ఉన్న వృద్ధ ఎడ్ల చంద్రమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. వెలుగు పల్లి గ్రామానికి చెందిన ఎడ్ల చంద్రమ్మ ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు దీనిలో ఒక కుమారుడు ఉద్యోగి మిగతా ఇరువురు పనిచేస్తూ గడిచిన 10 సంవత్సరాల క్రితం వివిధ సంఘటనలతో ముగ్గురు కుమారులు మరణించారు. ఎవరు సరిగా చూసుకోకపోవడంతో బిడ్డ వద్దనే ఉంటూ తన జీవనాన్ని గడుపుతున్నది. ప్రస్తుతం 60 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండి పింఛను పొందుతున్నారు. గతంలో పలుమార్లు పింఛన్ కోసం ప్రయత్నం చేసినప్పటికీ విఫలమైందని ఆమెరోదించారు. ప్రస్తుతం ఈమె పేరు కనీసం రేషన్ కార్డులో కూడా లేకపోవడం గమనించవలసిన విషయమని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించిన మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ తాను సహాయం చేస్తానని ముందుకు రావడం అభినందనీయమని గ్రామస్తులన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి, 95 సంవత్సరాల వృద్ధురాలికి పింఛన్ ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కుటుంబ సభ్యులు కోరుతున్నారు. స్థానిక ఎంపీడీవో శేషు కుమార్ వివరణ కోరగా జరిగిన సంఘటనపై విచారణ జరిపి న్యాయం చేస్తానని అన్నారు

# వారాబంది విధానాన్ని రద్దు చేసి ఏప్రిల్ 15 వరకు నిరంతరాయంగా సాగునీరు ఇవ్వాలి...

**- బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబ**



తుంగతుర్తి మార్చి 13 నిజం చెపుతాంపంట పొలాలకు నిరంతరాయంగా సాగు నీరు అందించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తుంగతుర్తి ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి "మల్లెపాక సాయిబాబు" మాట్లాడుతూ.... రైతు వేసిన పంట నష్టపోకుండా ఉండాలంటే ఏప్రిల్ 15 వరకు నెల రోజుల వరకు నీటిని విడుదల చేసి ఎండుతున్న పంటలని కాపాడాలని, ఇప్పటి వరకు రైతు పంటల మీద చాలావరకు పెట్టుబడి పెట్టి ఖర్చు చేశారని, వారాబంది విధానంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు ప్రభుత్వం స్పందించి నీటిని విడుదల చేయకపోతే రైతులు భారీ స్థాయిలో నష్టపోతారని, కాంగ్రెస్ పార్టీ రైతులను అన్ని రకాలుగా మోసం చేసిందని, రైతు భరోసా ఇప్పటి వరకు ఇవ్వలేదని, రుణమాఫి పూర్తి చేయలేదని, సన్న వొడ్లకు బోనస్ ఇవ్వలేదని అన్నారు రైతులకు నీరందించకుంటే ఆమరణ నిరాహారా దీక్షకు సిద్ధమేనని అన్నారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు నాగరాజు, నర్సింహా రెడ్డి, గాజుల మహేందర్, కత్తుల నరేష్, సత్యానారాయణ, ఉప్పుల లింగయ్య, రఫీక్, యాదగిరి, సాయికృష్ణ, శ్రీనివాస్, సంక్రు నాయక్, లింగస్వామి, మహేష్, రమేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు

# సంతోషకర వాతావరణంలో హోలీ పండగ జరుపుకోవాలి

**- గరిడేపల్లి ఎస్ ఐ నరేష్**



గరిడేపల్లి మార్చి13(నిజం చెపుతాం)హోలీ పండుగ సందర్భంగా గరిడేపల్లి ఎస్ ఐ చలికంటి నరేష్ ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దని, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని ఆయన తెలిపారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలని, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దని కోరారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దని, ప్రార్థనా మందిరాల వద్ద రంగులు చల్లోద్దని సూచించారు. పండుగ వేళ ఎవరైనా గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

# భవిత కేంద్రంలో దివ్యాంగ విద్యార్థులకు బోధైన

హుజూర్ నగర్ మార్చి 13 నిజం చెపుతా న్యూస్ దివ్యాంగ్ విద్యార్థులకు బోధనఅందిస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను ( ఎల్ ఈ ఆర్ పి లను) క్రమబద్ధీకరణ చేయాలి : సుప్రీమ్ కోర్టు కీలక తీర్పు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2023-24 లెక్కల ప్రకారం 81000 మంది దివ్యాంగ పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో నమోదు అయి ఉన్నారు.ప్రస్తుతం విద్యాశాఖ నందు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఉన్న దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక ఉపాధ్యాయులైన ఎల్ ఈ ఆరపిలు 790 మంది గత 19 సంవత్సరాలుగా విద్యాబోధన అందిస్తూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నారు.సుప్రీమ్ కోర్టు తేది 07/03/2025 రోజున ఇచ్చిన తీర్పు ప్రకారం భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో దివ్యాంగ పిల్లలకు విద్యాబోధన అందిస్తూ కాంటాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న రోజు వారి వేతనం కింద పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను వారి యొక్క సర్వీసును పరిగణలోకి తీసుకొని వారికి పే స్కేల్ ఇవ్వాలని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును వెలువరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం నందు ప్రస్తుతం 790 మంది ప్రత్యేక ఉపాధ్యాయులైన ఎల్ ఈ ఆర్ పిలు గత 19 సంవత్సరాలుగా సమగ్ర శిక్షా అభియాన్ లో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తూ దివ్యాంగ పిల్లలకు విద్యాబోధన అందించడం జరుగుతుంది. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి మహారాష్ట్ర నందు 3100 మందినీ,మణిపూర్ రాష్ట్రం నందు 272 మందినీ, హర్యానా రాష్ట్రంలో 146 మంది కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను క్రమబద్ధీకరణ చేయడం జరిగింది.ప్రస్తుతం పని చేస్తున్న ఎల్ ఈ ఆర్ పి లు ప్రత్యేక విద్యకు సంబంధించిన విద్యార్హతలు కలిగి ఉండి, రిహాబిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా చేత గుర్తింపబడిన సర్టిఫికెట్ను కలిగి ఉండి నోటిఫికేషన్ ద్వారా రాత పరీక్ష నిర్వహించి రోస్టర్ కం రిజర్వేషన్ పద్ధతిలో నియమించడం జరిగింది.గత ప్రభుత్వం 2020-21 విద్యా సంవత్సరం లెక్కల ప్రకారం జీవో ఎంఎస్ఎన్ఓ:97 ప్రకారం 18500 మంది పిల్లల సంఖ్య ప్రకారం 1523 పోస్ట్ లు (ప్రాథమిక స్థాయిలో 796 జీఎస్టీ పోస్ట్ లు , ఉన్నత స్థాయిలో 727 పోస్ట్ లు శాంక్షన్ చేయడం జరిగింది.ఇందులో ప్రమోషన్స్,నోటిఫికేషన్ ద్వారా నింపినా ఇంకా 670 పోస్టుల వరకు ఖాళీగా ఉన్నాయి.కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 19 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో నమోదైన దివ్యాంగ పిల్లలకు విద్యాబోధన అందిస్తూ కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులైన ఎల్ ఈ ఆర్ పిసర్వీస్ ని పరిగణలోకి తీసుకొని వారికి సుప్రీంకోర్టు ధర్మాసనం తేది : 07/03/2025 రోజున ఇచ్చిన తీర్పు ప్రకారం ప్లే స్కేల్ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐఈ ఆర్ పిల సంఘం పక్షాన జిల్లా అధ్యక్షులు పెండెం శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పోరెడ్డి కవిత రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మైనేని మురలీధర్ రావు రాష్ట్ర ప్రభుత్వమును కోరారు

# కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా అన్నదానం



హుజూర్ నగర్ మార్చి 13 నిజం చెపుతాం న్యూస్తె లంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు.కల్వకుంట్ల కవితక్క జన్మదినం సందర్భంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంతెలంగాణ మలిదశ ఉద్యమంలో జాగృతి ద్వారా మహిళలందర్ని ఏకం చేస్తూ స్వరాష్ట్ర సాధనలో తన వంతు పాత్ర పోషించిన తెలంగాణ రుద్రమ్మ దేవి,తెలంగాణ జాగృతితో జనమందరిని ఏకం చేసి.. తెలంగాణ బతుకమ్మను విశ్వవ్యాప్తంగా చేసిన.. సిరిసిరి మువ్వల మా సింగిడి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్క పుట్టిన రోజు సందర్భంగాజన్మదిన శుభాకాంక్షలుతెలుపుతూ తెలంగాణ జాగృతి జిల్లా నాయకులు ఎస్.కెమస్తాన్ అధ్వర్యంలో.. హుజూర్ నగర్ పట్టణంలోని సాయిబాబా గుడి వద్దఎమ్మె ల్సీకవితక్క పేరుతో అర్చన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో.. జాగృతి నాయకులు కుక్కునూరు గోవర్ధన్, సుధాకర్ లక్ష్మన్ నర్సింహరావు, రాజేష్, ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులుబచ్చలకూరి నాగశేఖర్, శంకరా చారి, వేణుబీఆర్ఎస్ నియోజకవర్గయూత్ అధ్యక్షుడు ములకలపల్లి రాంబాబుబీఆర్ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షుడు లంకెపల్లి నాగార్జున,బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు తోట బిక్షం, అభిమళ్ళ నాగరాజు, కదారి రవి కుమార్, మెరిగ సాయి, మొక్కా వెంకటేష్, మరియు బీఆర్ఎస్ నాయకులు బచ్చలకూరిశ్రీను,వెంకటేష్,ప్రభాకర్,వీరాస్వామిపన్నీరుయాకయ్య నజీరరవీందర్ తదితరులు పాల్గొన్నారు

# ఆశీర్వాద్ లైవ్ చేపల మార్కెట్ భారీ మోసం...

**- నీళ్లలో గ్యాస్ ఆక్సిజన్ తో చేపలు పెంపకం.**
**- ఆర్ 3,ఎన్.ఎస్. పి కాలవలో కరెంటు మోటర్.**
**-ఆర్ 3,కాలువ పక్కన ఉన్న ఇళ్లల్లో నుంచి బాత్రూం,మూత్రశాల,మరుగుదొడ్ల,వ్యర్ధాల ,**
**- ఆ నీటిని ట్యాంక్ లోకి నిల్వ చేసి ఆశీర్వాద్ మార్కెట్లో చేపల పెంపకం.**
**- చేపలు పెంచే విధానం చూస్తే మళ్లీ జీవితంలో చేపల కర్రీ తినరు.**
**- చేపల ఒక కేజీ ₹250 నుంచి 300 రూపాయలకుఅమ్ముతన్న. ఆశీర్వాద్ చేపల మార్కెట్ యజమాని.**
**- చనిపోయిన చేపలు కేజీ ₹100 రూపాయలని.డైరెక్టర్ బోర్డు పెట్టి అమ్ముతున్నపట్టించుకోని.అధికారులు.**
**- మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తున్నాడు.**




నేరేడుచర్ల మార్చి,14 (నిజం చెపుతాంన్యూస్): నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఆశీర్వాద్ చేపల లైవ్ మార్కెట్లో భారీగా మోసం పోతున్న పట్టించుకోని ఎన్.ఎస్.పి. మున్సిపల్ అధికారులు. ఎన్.ఎస్. పి. కాలువ ద్వారా వచ్చే నీళ్లు ప్రజల అనారోగ్యం పాలు అవుతున్నరు.ఆర్ 3 ఎన్ఎస్పీ కాలవలో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని కాలవ కట్టమీద ఉన్న ఇళ్లలో, హోటల్లో, మెయిన్ సెంటర్ లోని మరుగుదొడ్ల నీళ్ళు బాత్రూంలో నీళ్లు టాయిలెట్ వ్యర్ధాలు చికెన్ వ్యర్ధాలు ప్రతి ఒక్క ఇంటి నుంచి వచ్చే బాత్రూంలో నీళ్లు కూడా బైక్ సర్వీసింగ్,పాయింట్ల చెడు నీళ్లు ఈ ఆర్ 3, ఎన్.ఎస్. పి. కాలవ లో నుంచి వెళ్తుంటాయి ఈ నీళ్లతో చేపల పెంపకం పెట్టి నేరేడుచర్లలో లైవ్ చేపలంటూ ఆశీర్వాద్ చేపల మార్కెట్ యాజమాని భారీగా మోసం చేస్తున్నాడు. ఈ చేపలు తినడం వల్ల ఫుడ్ పాయిజన్ అయితుందని కొంతమంది ప్రజలు తెలిపారు హాస్పటల్లకు వెళ్లి మున్సిపాలిటీలోని ప్రజలు వేలకు వేల రూపాయలు వదిలించుకున్నారు ఈ ఎన్. ఎస్ పి. ఆర్.3.కాలవ నీళ్లలో ఇన్ని మలినమైన వ్యర్ధాలతో చేపలు పెంచుతూ ప్రజలను అనారోగ్య పాలు చేస్తున్న ఆశీర్వాద్ చేపల మార్కెట్ యాజమాని పై అధికారులువెంటనే చర్యలు తీసుకోవాలి.

**1,మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డివివరణ:**
ఆశీర్వాద్ చేపల వ్యాపారం చేసే యజమాని మా దగ్గర ఎలాంటి పర్మిషన్ తీసుకోలేదు కమిషనర్ అశోక్ రెడ్డి తెలిపారు. చేపల వ్యర్ధాలను కాలువలో వేయటం వల్ల చుట్టూ ఉన్న గృహ నివాస దారులు కి దుర్వాసన వస్తుందని మున్సిపల్ అధికారులకు తెలియజేశారు . 2,చేపల మార్కెట్ మెయిన్ రోడ్డు పై ఉండటంతో ట్రాఫిక్ చాలా ఇబ్బందిగా ఉన్నది. వెంటనే అతనిపైపోలీస్ అధికారులు చర్య తీసుకోవాలని ట్రాఫిక్ నియంత్రించాలని తెలిపారు .
3,ఎన్.ఎస్.పి.అధికారులు ఆర్. 3, కాలువలో మోటర్ పెట్టి చెడు నీళ్లతో చేపల పెంపకం చేస్తూ ఉంటే ఎన్.ఎస్.పి. అధికారులు పట్టించుకోవడం లేదు ఎన్.ఎస్.పి. అధికారులు వెంటనే స్పందించి ఇతని పై చర్య తీసుకోవాలని తెలిపారు. అధికారులందరూ కలిసి ప్రజల ఆరోగ్యాలు కాపాడాలని కస్టమర్లు కోరారు.

## గ్రామాలను అభివృద్ధి చేసుకుందాం



తలమడుగు మర్చి 13 ( నిజం చెబుతాం ) : తలమడుగు మండలం కేంద్రం లో మరియుకొత్తూరు గ్రామం లో ఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మంజూరైన సీసీ రోడ్లు మురికి కాలువల పనులను గురువారం మాజీ జెడ్పిటిసి సభ్యులు గోక గణేష్ రెడ్డి స్థానిక నాయకులు స్థానిక ప్రజలతో కలసి ప్రారంభించారు. తలమడుగు గ్రామం లో 8లక్షలు రూపాయలతో సీసీ రోడ్డును కొత్తూరు గ్రామంలో 5 లక్షల రూపాయలతో మురికి కాలువల పనులను మొదలు పెట్టడం జరిగింది. గోక గణేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామన్ని అన్ని రకాల అభివృద్ధి చేసుకోవడమే ద్యేయం అని గ్రామల అభివృద్ధి కోసం ఎటువంటి బేజాషాలు లేకుండా అందరం కలసి అభివృద్ధి చేసుకుందాం అని తెలిపారు. అలాగే మండలానికి సీసీ రోడ్లకు కోసం ఒక్క కొటి అరవై ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ కు మండల ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాబన్న మాజీ ఎంపీపీ లక్ష్మి రాజేశ్వర్ మాజీ ఎంపిటిసి వెంకన్న యాదవ్ రావుల నారాయణ కాడే నారాయణ ఇంద్రసేనారెడ్డి నారాయణ ధమ్మారెడ్డీ జగదీష్ రెడ్డి రామయ్య హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధుడిని కాపాడిన బాసర పోలీసులు



నిర్మల్ కలెక్టరేట్ మార్చి 13( నిజం చెబుతాం ) కుటుంబ సమస్యలతో కొట్టుమిట్టాడుతు కాలం వెళ్లదీస్తున్న కొందరి అభ్యాగులకు మరణం సరైన నిర్ణయం కాదని జిల్లా ఎస్పీ ఆదేశాలతో బాసర బ్రిడ్జి వద్ద నిరంతర పర్యవేక్షణలో భాగంగా ఓ వృద్ధుడిని కాపాడిన సంఘటన బాసర గోదావరి నది బ్రిడ్జి వద్ద చోటుచేసుకుంది గత 15 రోజుల నుండి నిర్మల్ జిల్లాఎస్పీ జానకి షర్మిల ఆదేశాలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పదిమందిని కాపాడిన బాసర పోలీసులు గురువారం రోజున నిజామాబాద్ జిల్లా నవీపేట మండలం అబ్బపురు గ్రామానికి చెందిన బాపని రామయ్య అనే వృద్ధుడు బ్రిడ్జిపై దూకడానికి ప్రయత్నించగా అక్కడే ఉన్న పోలీసు మోహన్ సింగ్ ఫారెస్ట్ చెక్ పోస్ట్ వాచర్ నరేందర్లు వృద్ధుని కాపాడి పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు ఈ విషయం తెలుసుకున్న ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ జానకి షర్మిల కానిస్టేబుల్ మోహన్ సింగ్ ఫారెస్ట్ చెక్ పోస్ట్ వాచర్ నరేందర్ లను అభినందించారు

## బి. టి. రోడ్ కావాలని అధికారులకు విన్నపం



నిర్మల్ జిల్లా బ్యూరో, మార్చి 13(నిజం చెపుతాం ). నిర్మల్ జిల్లాలోని మంజులాపూర్ మరియు తాంశ మధ్య ల 4 సంవత్సరాల కిందట వంతెన నిర్మించడం జరిగింది. ఆ రోడ్ అస్తవ్యస్తంగా ఉండడం వలన, వాహనాలకు బాగా ఇబ్బందిగా ఉన్నది. ఆ మట్టి రోడ్ ను బి. టి.రోడ్ గా మార్చాలని, చుట్టుపక్కల గ్రామస్తులు, ప్రయాణికులు, మా యొక్క సమస్యను అధికారులు పట్టించుకోగలరని, విన్నవించుకున్నారు.

## తలమడుగు లో ఘనంగా కామ దహనం



తలమడుగు మర్చి 13 ( నిజం చెపుతాం) : తలమడుగు మండల కేంద్రము లో కాముని దహనాన్ని యువకులు ప్రజలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డప్పు చప్పులతో గ్రామస్తులు ఆలయం వద్దకు చేరుకొని పూజలు నిర్వహించి కామ దహన కార్యక్రమం నిర్వహించారు యువకుల కేరింతలతో కొలహలం గా సందడిగా ఆ ప్రాంతం మారింది హెూలి పండుగకు ఒక రోజు ముందు రాత్రి కాముని దహనం చేయడం అనవాయితీగా వస్తోంది. దాంట్లో భాగంగా హనుమాన్ మందిర్ వద్ద కాముని దహనాన్ని నిర్వహించారు. ప్రజలందరూ భక్తి శ్రద్ధలతో వేడుకను నిర్వహించారు. శుక్రవారం హెూలి పండుగ వేడుకలను జరుపుకోనున్నారు. హెూలి పండుగ వేడుకలకు యువకులు విద్యార్థులు ప్రజలు ఘనంగా జరపుకునేందుకు సంసిద్ధం అయ్యారు. మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో హెూలి వేడుకలను జరుపుకోనున్నారు.

# పిల్లల తల్లిదండ్రులకు ఆటల పోటీలు...

**- పలువురిని ఆకట్టుకున్న ఆటల పోటీలు**
**- చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న పిల్లల తల్లిదండ్రులు**

కోదాడ రూరల్ న్యూస్ ,మార్చి 13 ( నిజం చెపుతాం )స్థానిక 17వ వార్డు నయా నగర్ లో గల కిడ్జీ పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలకు ముఖ్యఅతిథిగా మాజీ వార్డ్ కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు పాల్గొని డైస్ వేసి ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఒడిదుడుకులు నిత్యజీవితంలో వంటగదికే పరిమితమైన తల్లిదండ్రులకు ఆటల పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మనం ఒక నాడు చిన్న పిల్లలమే మేము మీలానే ఆడుకున్నాము ఇవి మా తీపి జ్ఞాపకాలు అని పిల్లలకు చెబుతూ ఆటలలో చక్కని ప్రతిభ కనబరిచారని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు



చేసిన పాఠశాల యాజమాన్యాన్ని పిల్లల తల్లిదండ్రులు అభినందించారు. అనంతరం కౌన్సిలర్ ఆటలు వాడి తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ



కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గులామ్ మంజూర్,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి క్రీడా క్విజ్ పోటీల్లో కోదాడ విద్యార్థుల ప్రతిభ

కోదాడ రూరల్ న్యూస్, మార్చి 13( నిజం చెపుతాం ) భారత కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ మరియు భారతీయ క్రీడా ప్రాధికార సంస్థ ( స్పోర్ట్స్ అథారిటీ అఫ్ ఇండియా ) సంయుక్తంగా జాతీయ స్థాయిలో ఈ రోజు ఫిట్ ఇండియా ( ఫిట్ ఇండియా క్విజ్ ) ఫైనల్ పోటీలు ఆన్లైన్ లో నిర్వహించడం జరిగింది. దేశవ్యాప్తంగా రాష్ట్ర స్థాయిలో విజేతలైన (32) జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. తేజ విద్యాలయ 10వ తరగతి విద్యార్థులు పల్లా హృతిక్ మరియు కొంద్రు నవీన్ కుమార్ తెలంగాణ రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలిచి ఈ రోజు జరిగిన జాతీయస్థాయి ఫైనల్ క్విజ్ లో పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో (4)వ స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి (4) వ స్థానంలో నిలిచిన తేజ విద్యాలయ కోదాడ విద్యార్థులు 5 లక్షల (5,00,000/- ) నగదు బహుమతులను అందుకోనున్నారు. ఫిట్ ఇండియా క్విజ్ విజేతగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని వారణాసికి చెందిన సన్ బీమ్ స్కూల్ ప్రథమ స్థానం (25 లక్షల రూపాయలు ) , కేరళ ఎర్నాకుళం కు చెందిన ఎస్సిసి విద్యానికెతన్ ద్వితియ స్థానం (15 లక్షల రూపాయలు) , హర్యానా రాష్ట్రం గురుగ్రామ్ కు చెందిన డి ఏ వి స్కూల్ తృతీయ స్థానం (10 లక్షల రూపాయలు )సాధించారు. తెలంగాణ రాష్ట్రం, సూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన తేజ విద్యాలయ విద్యార్థులు జాతీయ స్థాయి క్విజ్ పోటీల్లో రాణించినందుకు పాఠశాల ప్రిన్సిపాల్ ఉస్తేల రమాదేవి అభినందించారు. పల్లా హృతిక్ , ఖమ్మం జిల్లా హుస్నాబాద్ గ్రామం. తల్లిదండ్రులు వ్యవసాయ కుటుంబం నేపథ్యం. 5వ తరగతి నుంచి తేజ విద్యాలయ హస్టల్ లో ఉండి చదువుతున్నాడు. సాఫ్టేవర్ ఇంజనీర్ కావడం లక్ష్యంగా చెప్పడమైనది. ఇష్టమైన ఆట పుట్ బాల్ . ప్రధాన అభిరుచి క్విజ్ . కొంద్రు నవీన్ కుమార్ తండ్రి జయరాజ్ తెలంగాణ ఎక్సైజ్ శాఖలో కానిస్టేబుల్. (6) వ తరగతి నుండి తేజ విద్యాలయలో చదువుతున్నాడు. జీవిత లక్ష్యం సివిల్ సర్వీస్ సాధించడం గా పేర్కొన్నాడు. ఇష్టమైన క్రీడా పుట్ బాల్.



ప్రధాన అభిరుచి పుస్తక పఠనం , క్విజ్ .సాధించడం గా పేర్కొన్నాడు. ఇష్టమైన క్రీడా పుట్ బాల్. ప్రధాన అభిరుచి పుస్తక పఠనం, క్విజ్.

## 100 రోజులు కంప్లీట్ చేసుకున్న రైతుల కొరకు అవగాహన సదస్సు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మార్చ్ 13 (నిజం చెపుతాం)వర్మీ కంపోస్ట్ పై మరియు జాతీయ ఉపాధి హామీ కల్పిస్తున్న వివిధ పథకాలపై రైతులతో అవగాహన సదస్సు కొరకు వారం రోజులపాటు 100 రోజులు కంప్లీట్ చేసుకున్న రైతుల కొరకు అవగాహన సదస్సు నిర్మల్ జిల్లా ముధోల్ మండలం లోని ఎడ్మిట్ చించాల వెంకటాపూర్ తండా తరుడా గ్రామాలు అవగాహన సదస్సు కొరకు కంపోస్టులు తయారీ రైతుల కొరకు పెస్టిసైడ్ మందులు వాడకుండా రైతు ఉపయోగించే ఆవుపేడ గేదె పేడ వ్యర్థ పదార్థాలతో వానపాములతో తయారు చేసే ఎరువులను వాడి నాసిరకం పదార్థాలు కాకుండా నేటి సమాజంలో మానవులు బతకటానికి షుగర్ బీపీ ఇలాంటి వ్యాధులు రాకుండా ఉండటానికి సేంద్రియపు ఎరువులను వర్మీ కంపోస్ట్ ఎరువులను వాడి ప్రజలు జబ్బుల బారిన పడకుండా ఉండాలని ఉద్దేశంతో గ్రామీణ అభివృద్ధి సంస్థ కె వి కె వారి సౌజన్యంతో అవగాహన సదస్సు కొరకు పాటు ట్రైనింగ్ ఇచ్చి రైతులు ఎలా ఉండాలి ఏ రంగాల ముందు పోవడానికి అవకాశం కల్పిస్తుంది నీటి సమాజంలో రోజుకు 0.20 బతుకుతున్నారు విత్తనము నెలలో వేసినప్పటినుండి తిరిగి విత్తనం వచ్చేవరకు రసాయన ఎరువులు రసాయన మందులతో పిచికారి చేస్తూ ప్రజల జీవితాలతో నాటకం ఆడుతున్నటువంటి కంపెనీలను శాస్తి పలికాలని కంపోస్టులు వాడుతూ ప్రజల 100 సంవత్సరాలు జీవించాలని దీనిపై అవగాహన సదస్సు నిర్వహించడానికి గ్రామీణ అభివృద్ధి సంస్థ వారు మరియు కె.వికె వారు వారి సౌజన్యంతో రాబోయే రోజుల్లో 13 నుంచి 27 తారీకు వరకు అవగాహన సదస్సులు ట్రైనింగ్ నిర్వహిస్తూ ముధోల్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త గారి ఆధ్వర్యంలో ట్రైనింగ్ లిస్టు ప్రోగ్రాములు స్టార్ట్ చేస్తున్నారు ఇట్టి కార్యక్రమంలో శివకుమార్ డిస్టిక్ ప్రాజెక్ట్ ట్రైనింగ్ మాస్టర్ మరియు సౌమ్య మరియు రమేష్ మరి గురు చరణ్ శీర్ష ఏపీవో ముధోల్ సూర్యకిరణ్ సి సి మరియు ఎఫ్ఏలు గ్రామాల రైతులు ఇన్ విట్టల్ యాదవ్ గురుప్రసాద్ యాదవ్ శ్రీకాంత్ రెడ్డి అంజు సూర్యం రెడ్డి శ్రీధర్ మరియు నాలుగు గ్రామాలకు



సంబంధించిన రైతులతో పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమం తరుణ రైతు వేదికలో వారం రోజులపాటు నిర్వహిస్తున్నారు చివరి రోజున 27 తారీకు రోజు జిల్లా కలెక్టర్ పిడి మేడంతో పాటు ఏపీఓ గ్రామీణ అభివృద్ధి సంస్థ వారు పాల్గొనడం జరుగుతుంది

## ప్రజల మనస్సు ను గెలిచినా నాయకుడు

**- రైతు నుండి రాష్ట్ర స్థాయి నేత వరకు ఎదిగిన రాష్ట్ర డైరీ మాజీ చైర్మన్ లోక భూమా రెడ్డి.**
**- ఎంత ఎదిగిన ఒదిగి ఉండే నైజం గల నాయకుడు**
**- ఎందరో నాయకులను తీర్చిదిద్దిన లోక భూమా రెడ్డి**

తలమడుగు మార్చి 13 ( నిజం చెబుతాం ) : ఒక సాధారణ రైతు నుండి రాష్ట్ర స్థాయి లో నేత గా ఎదిగి స్వయానా మాజీ సీఎం బారసా పార్టీ అధి నాయకుడు కెసిఆర్ తో శబాష్ అనిపించుకున్నా నాయకుడే రాష్ట్ర మాజీ డైరీ చైర్మన్ లోక భూమా రెడ్డి గురువారం అయన జన్మదిన న్ని పురస్కరించుకొని అయన సొంత గ్రామం రూయ్యడి లో అయన జీవిత చరిత్ర ను తెలిపే లోక నేత భూమా రెడ్డి జీవన ప్రస్థానం అనే బుక్ ను వేలాది మంది ఆత్మీయులు అభిమానులు అధికారులు నాయకుల సమక్షంలో లో కన్నుల పండగ గా అయన జీవిత చరిత్ర పుస్తకం ఆవిష్కరించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస్ రెడ్డి హాజరు అయ్యారు వారు మాట్లాడుతూ




సాధారణ రైతు కుటుంబం నుండి రాష్ట్ర స్థాయి నేత గా ఎదిగిన లోక భూమా రెడ్డి జీవితం అందరికి ఆదర్శం అమ్మలాంటి ఊరు ను అభివృద్ధి పథం లో తీసుకెళ్తూ తన మన ఎక్కువ తక్కువ కులం మతం అనే బేధాలు లేకుండా అందరిని ఆప్యాయంగా పలకరించే మనస్సున్న నేత తన రాజకీయ ప్రస్థానం లో ఎందరికో అవకాశలు ఇచ్చిన మహా నేత అని తెలిపారు. లోక భూమా రెడ్డి మాట్లాడుతూ నేను నా జీవితం లో ఊరి ప్రజల ప్రేమ ను పలువురి అభిమానాన్ని వేలాది మంది ఆశీస్సులు పొందగలిగాను అదే నా జీవితానికి సంతృప్తి అని,ఇతంకటే సంతోషం నా జీవితం ఏమి లేదు నన్ను



ఆదరించి అభిమానించే వారికే నా జీవితం అంకితం జీవితం లో ఎన్నో ఒడి దుడుగులు ఎదుర్కొని ప్రజల ప్రేమతో అభిమానల అండ తో రాష్ట్ర స్థాయి లో రాజకీయం చేశానని అందరు బాగుండాలని కోరుకోవడమే నా అభిమాతం అని తెలిపారు.జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున నాయకులు ఈ కార్యక్రమానికి హాజరు అయ్యారు ఈ కార్యక్రమం లో లోక విష్ణు వర్ధన్ రెడ్డి కేదారిశ్వర్ రెడ్డి దామోదర్ రెడ్డి సత్యనారాయణ మనీషా పోత రెడ్డి మహిళా కమిషన్ సభ్యురాలు ఇశ్వరిబాయి జిల్లా జడ్పీ సీఈఓ జితేందర్ రెడ్డి అభిమానులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు సన్మానాలు

తలమడుగు మార్చి 13 (నిజం చెపుతాం) : కజ్జర్ల గ్రామానికి చెందిన పలువురు అభ్యర్థులు వివిధ శాఖల్లో ఉద్యోగాలు సాధించడంతో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అభ్యర్థులను పాఠశాల తరఫున సన్మానించారు. గ్రామానికి చెందిన చింతలపెల్లి ప్రీతం రెడ్డి గ్రూప్ 2లో స్టేట్ 5%ష్ట్ర% ర్యాంక్ జోనల్ లో 1ర్యాంక్ సాధించారు అదేవిధంగా తలారి పోతన్న కుమార్తె శ్రీమతి లింగమ్మ గురుకులం తెలుగు జూనియర్ లెక్చరర్ పోతన్న ఇద్దరు కుమారులు తలారి లింగన్న తలారి శ్రీకాంత్ %ణం౩% లో తెలుగు ఉపాధ్యాయులుగా అగ్గిమల్ల గంగన్న కుమార్తె మణిలత స్కూల్ అసిస్టెంట్ సాంఘీక శాస్రంకు సెలెక్టు కావడంతో వీరిని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బోథ్ నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి మొట్టి కిరణ్ కుమార్ అగ్గిమల్ల గంగన్న వెంకట్ రెడ్డి జై భారత్ రెడ్డి తలారి పోతన్న ప్రధానోపాధ్యాయులు కృష్ణారావు ఉపాధ్యాయులు రఘునాథ్ మహేష్ రవీందర్ దాసు తదితరులు పాల్గొన్నారు



# సైబర్ నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన.**



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 13 ( నిజం చేపుతాం)సైబర్ నేరగాళ్ల బరిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ అనసూయ అన్నారు. బుధవారం నారాయణపేట మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో విడ్స్ ఎన్జీవో ఆద్వర్యంలో గ్రామస్థులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు అడిగే కేవైసీ చేయాలని,లక్కి లాటరీ గెలిచారని మొబైల్ ఓటీపీ చెప్తే, అనవసర లింకులు నొక్కితే అకౌంట్లోనీ డబ్బులు దోచేస్తారన్నారు.అలాగే జీవితాలు డబ్బుతో ముడిపడి ఉన్నాయని, ప్రతినెల ఆదాయం ఖర్చుల మధ్య వ్యత్యాసం తెలుసుకుని ముందుచూపుగా డబ్బును పొదుపు చేసి భవిష్యత్ అవసరాల కొరకు ఉంచుకోవాలన్నారు. బ్యాంక్ అకౌంట్ కల్గిఉన్న వారు బ్యాంక్ లలో అందుబాటులో ఉన్న పిఎం జె జె బివై, పిఎం ఎస్ బివై, ఎస్బిఐ జనరల్, లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు చేసి ధీమాగా జీవించాలని, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాలలో చేరాలనీ సూచించారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ పథకాలలో చేరి ప్రజలు లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ అనిల్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

# బోయాలను ఎస్టిలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి...

నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి 13 ( నిజం చెపుతాం)అణగారిన కులం అయిన బొయాలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని మండల బోయ సంఘం నాయకుడు జాలాల్ పూర్ మాజీ సర్పంచ్ శివప్ప కోరారు. బొయలను ఆన్ని ప్రభుత్వా లు నిర్లక్ష్యం చేశాయని అన్నారు.ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కులగణన గొప్పగా చేశామని చెబుతున్నదని కులాల ప్రాతిపదికన బోయ లను ఎస్టీ జాబితాలో చేర్చి న్యాయం చేయాలని కోరా రు. బోయాలను ఇతర రాష్ట్రాలు ఇప్పటికే ఎస్టీలుగా గుర్తించాయనీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కాగా పాలమూరు ఎంపి.డికె.అరుణ పార్లమెంట్ లో బోయలను ఎస్టీ లో చేర్చా లని పార్లమెంటు దృష్టికి తీసుకురావడం హర్షణీయం అని ఎంపికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బోయ సంఘం నాయకులు భింశప్ప ,చిన్న బైరప్ప,నార్శప్ప పాల్గొన్నారు.

# ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా విజయవంతం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చి 13 (నిజం చెబుతాం) ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్ డ్రైవ్ విజయవంతంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డా. కె. విజయకుమార్ తెలిపారు. టిఎస్ కెసి %ఽ% ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డా తిరుపతయ్య మాట్లాడుతూ కొంగర్ కలాన్ లోని ఫాక్స్కాన్ (ఫోస్కన్) కంపెనీలో అసెంబ్లింగ్ ఆపరేటర్ గా ఉద్యోగాలు నిర్వహించుటకు 54 మంది ఎంపికైనట్లు ప్రకటించారు. ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కి చెందిన 31 మంది తృతీయ సంవత్సర విద్యార్థులతో పాటు అర్హులైన 23 మంది ఇతర అభ్యర్థులు ఎంపికయ్యారని ఇంటర్వ్యూలు నిర్వహించిన ఎస్ కె ఎస్ ఎస్ సంస్థ ప్రతినిధులు కె ఎన్ డి మూర్తి, రేణుకలు పేర్కొన్నారు. కార్యక్రమంలో కెరియర్ గైడెన్స్ సెల్ సభ్యులు పి.విజయ్ కుమార్, డా.ఆర్ చంద్రసాగర్ , డా.ఎల్ చంద్రకళ, ఎం మమత, పి.వెంకటేశ్వర్లు ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మి దేవి ప్రధమ వార్షికోత్సవంలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చు 13 (నిజం చెబుతాం)ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ భరత్ నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మీ దేవి ప్రధమ వార్షికోత్సవంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ భూలక్ష్మీ కటాక్షం అందరి మీద వుండాలి అని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కడిగే శేఖర్, గంధం హరిశంకర్, వేముల దుర్గరెడ్డి సుంకరి ప్రభాకర్, దాడిగే లక్ష్మణ్, బ్రాహ్మాచారి జాజుల నగేష్ గౌడ్, చెలపతి రావు, మధుసూదన్ రెడ్డి, రఘునాథ్, శ్రీహరి గౌడ్, ప్రేమ్ కుమార్, వెంకటేష్, సల్ల ప్రభాకర్ రెడ్డి, గొరిగే మహేష్. నవీన్ గౌడ్,కృష్ణ, ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెూలీ పండుగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలి

**- జిల్లా ఎస్పి శ్రీ అశో%ఽ%క్ కుమార్ ఐపిఎస్ గారు**

**- ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు,మహిళల పట్ల మర్యాదగా ఉండాలి.**



జగిత్యాల, మార్చి 13 (నిజం చెపుతాం). హెూలీ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకున్నామని, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కావున జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో హెూలీ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువకులు అత్యుత్సాహం ప్రదర్శించరాదని ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని,చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వారి తల్లిదండ్రులకు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. హెూలీ రోజున పోలీస్ సిబ్బంది ముమ్మరంగా పెట్రోలింగ్ , డ్రంక్ అండ్ టెస్ట్ లు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హెూలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అదిక నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు అని సూచించారు. పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేయడం, గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కఠిన చర్యలుతీసుకోవడం తో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి గారు విజ్ఞప్తి చేసినారు.

# ఉప్పల్ హిల్స్ కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి బిజెపి పార్టీ మెరుపు ధర్నా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 13 ( నిజం చెబుతాం )గత పది రోజుల క్రితం కాలనీలో ఏర్పాటు చేసినటువంటి షెడ్డుని కొందరు ప్రైవేటు వ్యక్తులు మాయం చేసిన విషయం తెలుసుకొని జిహెచ్ఎంసి అధికారులకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. పది రోజులు గడుస్తున్నా జిహెచ్ఎంసి అధికారులు ఎలాంటి స్పందన లేకుండా ఉండటాన్ని నిరసిస్తూ గురువారం కాలనీ ప్రతినిధులతో కలిసి భారతీయ జనతా పార్టీ నాయకులు జిహెచ్ఎంసి కమిషనర్ చాంబర్లో నెల పై కూర్చుని నిరసన తెలుపడం జరిగింది. వెంటనే స్పందించిన జిహెచ్ఎంసి అధికారులు సంఘటనపై పూర్తి విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మార్నేని ఫణిందర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు, కార్యదర్శి ఆడేపు రమేష్ రేవెల్లి రాజు కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు మంగ సుధాకర్, కంచర్ల పరుశురాం, వెంకట్ ముదిరాజ్, జయరాం, వినయ్, విక్రమ్ శుభం,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి




కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం న్యూస్ మార్చి 13నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్ రావు పల్లి గ్రామంలో నర్సింగరావు పల్లి గ్రామ ప్రజలకు గ్రామ పెద్దలకు సైబర్ నేరగల వల్ల జాగ్రత్తగా ఉండాలని కానిస్టేబుల్ శ్యామ్ ప్రవీణ్ వీళ్ళిద్దరూ గ్రామ ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు వీడ్స్ ఎన్జీవో ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన నిర్వహించారు ఈ సందర్భంగా కానిస్టేబుల్ శ్యామ్ కానిస్టేబుల్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల అడిగే కేవైసీ చేయాలని లక్కీ డ్రా లాటరీ పొందారని మొబైల్ ఓటీపీ చెప్తే అనవసరంగా లింకులు చెప్తే అకౌంట్ లో నీ డబ్బులు దోచేస్తారు ప్రజలకు అవగాహన తెలిపారు

# చిల్కానగర్ డివిజన్లోని అన్ని గ్రవేయర్డ్ లో పార్కులకు నిధులు కేటాయిస్తాం

**- ఎమ్మెల్యే బండారి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్మార్చ్ 13 (నిజం చెబుతాం)చిల్కానగర్ డివిజన్ లో నీ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి కార్పొరేటర్ మాజీ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ శంకుస్థాపన చేశారు. చిల్కానగర్ డివిజన్లోని బాలాజీ ఎంక్లేవ్ పార్కులో కాంపౌండ్ వాల్ పెయింటింగ్, బెంచీలు, గార్డెన్ గ్రాసింగ్, గజాబొ ల ఏర్పాటు కు శంకుస్థాపన చేయడం జరిగింది, అదేవిధంగా చిల్కానగర్ డివిజన్లోని కుమ్మరి గ్రేవ్ యార్డ్ లో స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్, గ్రేవ్ యార్డ్ ఫ్లోరింగ్ మరియు స్టోర్ రూమ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్ లోని అన్ని పార్కులకు, గ్రేవ్ యార్డ్ ల మౌలిక సదుపాయాల కొరకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని కొనియాడారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో అన్ని గ్రేవ్ యార్డ్ ల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని, డివిజన్లోని అన్ని పార్కులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో పార్కుల అభివృద్ధి ఓపెన్ జిమ్ ల ఏర్పాటు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేస్తూ డివిజన్ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బాలాజీ ఎంక్యూ వెల్ఫేర్



అసోసియేషన్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి వారి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కుమ్మరి సంఘం అధ్యక్షులు వారి కార్యవర్గ సభ్యులు డివిజన్ మహిళా నాయకురాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉప్పల్ లక్ష్మీ నారాయణ కాలనీ లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 13 (నిజం చెబుతాం)ఉప్పల్ డివిజన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఉప్పల్ లోని లక్ష్మీనారాయణ కాలనీ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.కాలనీల్లోని మహిళలందరూ ఒక చోటకి చేరుకొని వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు.లక్ష్మీనారాయణ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు లూకాస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి.ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రావు, మధు బాబు, సురేందర్ రెడ్డి , చిన్నా రెడ్డి, వెంకట్ రెడ్డి, నాగరాజ్, శ్రీధర్, ప్రసాద్, పూర్ణచంద్రా రెడ్డి,మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, ప్రతిభ,లక్ష్మి పుష్ప, పుష్పలత, సత్యవతి, శ్వేత, స్వాతి, అనురాధ, భార్గవి, పార్వతి తదితరులు పాల్గొన్నారు

# శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలి





**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 13 (నిజం చెబుతాం)శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సంతోషంగా ఉండాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం నాచారం డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ లో బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కమిషనర్ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ మార్చి 13 (నిజం చెబుతాం)ఈస్ట్ జోన్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నీ తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యలను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువస్తూ అవి పెండింగ్ లో ఉన్న సమస్యల వారి పరిష్కార కొరకు నిధులు శాంక్షన్ చేయాల్సిందిగా కోరడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ వీలైనంత త్వరలో పైన చూపిన పనులన్నింటికీ నిధులు కేటాయించి పనులు పూర్తి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్, గీత ప్రవీణ్ ముదిరాజ్, శిరీష సోమ శేఖర్ రెడ్డి , పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, గంధం నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఈసీఐఎల్ కంపెనీ చైర్మెన్ %ఽ% మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ కుమార్ ను కలిసిన ఈటల ,బండారి



మార్చ్ 13 (నిజం చెబుతాం) ఈసీఐఎల్ కంపెనీ చైర్మెన్ %ఽ% మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ కుమార్ ను తన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలు సీస్సార్ ఫండ్స్ గురించి చర్చించిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల అభివృద్ధి,సీసీ కెమెరాలు అభివృద్ధికి నిధుల కోసం చర్చించడం జరిగింది.అలాగే వాకింగ్ ట్రాక్ ఏర్పాటు మొదలైన విషయాలు సుదీర్ఘంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, మహేష్ గౌడ్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.